అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము

ఆంధ్రపత్రిక

300836

STAY AT ARYANIVAS
BIGGEST HINDU LODGING & BOARDING
KALBADEVI ROAD, BOMBAY-2.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 41 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 12-5-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

ప్రణాళికా సంఘం సిఫార్సులపై కాంగ్రెస్ సంఘం పరిశీలన

కాంగ్రెసు పెత్తనదారులపైన, హిందూ మతతత్త్వంపైన నెహ్రూ తీవ్ర విమర్శ

'కాంగ్రెసులో అభివృద్ధి నిరోధక శక్తులను, మతతత్త్వాన్ని నిర్మూలించా'లని సూచన

కుటుంబ నియంత్రణ విధానం

వినోబాభావే విమర్శ

ఇబ్రాలీ కరంజీ, మే 10: ప్రభుత్వం తలపెట్టిన కుటుంబ నియంత్రణ ఉద్యమాన్ని ఆచార్య వినోబాభావే విమర్శించారు. మనదేశంలో ఈవిధమైన ప్రచారానికి ప్రభుత్వం ఎలా పూనుకుంటో అర్థంకావడంలేదు.

ఆరేండ్లక్రితం ఢిల్లీ వెళ్ళినప్పుడు ఈ విధానంపట్ల తమ నిరసనను ప్రణాళికా సంఘ సభ్యులకు తెలిపానని, శాస్త్రీయ ప్రయోగాలు జరపకుండా ఈపథకాన్ని అమలుచేయమని వారు మాట ఇచ్చారని శ్రీ భావే విల్లడించారు.

భారత సేవక్ సమాజ్ ప్రతినిధి వర్గంలో మాట్లాడుతూ, శ్రీ భావే పై విషయాలు తెలిపారు. సమాజ్ పని చేస్తున్న తీరునుకూడా ఆయన విమర్శించారు. రాజకీయపార్టీలకు దూరంగా ఉండడంతో సమాజ్ కార్యక్రమం కొంత పక్షవాతానికి గురైందనీ, కుటుంబనియంత్రణవంటి వివాదాస్పద విషయాలకు వారు దూరంగా ఉండాలనీ అన్నారు.

పాడుపులచేత ఆధ్యాత్మిక కేంద్రాలను స్థాపించడంలోను, కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటుచేయడంలోను కూడా భారత సేవక్ సమాజ్ సభ్యులకు ఆసక్తి సమంగా ఉన్నట్లు కనిపిస్తోందనీ, ఈ ద్వైధవిధానంవల్ల సమాజ్ కృషి పూర్తిగా దెబ్బతింటుందనీ హెచ్చరించారు. ఆధ్యాత్మిక విలువలపై విశ్వాసం కలవారైన కుటుంబ నియంత్రణను సమర్థించరన్నారు.

బన్సాలీ నిరశన దీక్ష

జాగపూర్, మే 10: అణ్వస్త్రాల ఉత్పత్తిని, పరీక్షలను అగ్రరాజ్యాలు నిలిపివేయాలని కోరుతూ గాంధీజీ శిష్యుడు ఆచార్య భిక్షాలీ నిరశన దీక్ష ప్రారంభించి నేటికి 8వ రోజౌతోంది. వైద్యసౌకర్యం నిమిత్తం ఈయనను తక్కిగ్రామంనుండి నేడు ఇక్కడకు తీసుకు వచ్చారు. ఇప్పటికి ఈయన బరువు 35 పౌనులు తగ్గింది.

ప్రజా జీవన రంగంలో నైతికపతనంపట్ల 'జుగుప్స'

న్యూఢిల్లీ, మే 10: భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ ప్రారంభమైన అఖిలభారత కాంగ్రెసు సంఘ 'ఆత్మ విమర్శన' సమావేశంలో రెండు పర్యాయాలు ప్రసంగిస్తూ, హిందూ మతతత్త్వాన్ని, పాత పద్ధతులు పునరుద్ధరించే ప్రయత్నాలను, "కాంగ్రెసులో పెత్తనం చెలాయించే వారిని" నిశితంగా విమర్శించినట్లు తెలుస్తున్నది.

దేశంలో ప్రజా జీవనరంగంలోను, ముఖ్యంగా కాంగ్రెసు వారిలోను నీతి నిజాయితీలు అంతరంతకు దిగజారి పోతూ ఉండడం తనకు ఎనలేని జుగుప్స కలిగించినదని ఆయన చెప్పారు. "కాంగ్రెసు సంస్థలో అభివృద్ధి నిరోధకశక్తులను, మతతత్త్వాన్ని నిర్మూలించడానికి" కఠినమైన చర్యలు జరపాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రధానమంత్రి పదవినుంచి తాత్కాలికంగా వైదొలగే సంకల్పాన్ని విరమించ నిశ్చయించడానికి ఇప్పటి అంతర్జాతీయ పరిస్థితి చాలావరకు కారణమైనదని శ్రీ నెహ్రూ వివరించినట్లు తెలుస్తున్నది.

ప్రధానమంత్రి పదవినుంచి విరమించాలనే ఆలోచన తనకు లేదని శ్రీ నెహ్రూ తిరిగి హామీ ఇచ్చారు. శారీరకంగా తనకు అలసట ఏమీ లేదని ఆయన చెప్పారు. కాని మానసికంగా అలసట చెందినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

అధిష్ఠానవర్గంపై విమర్శ

ఈ నేల సమావేశంలో దాదాపు 250 మంది సభ్యులు, పరోక్ష సభ్యులు హాజరైనారు. ఉదయం అరగంటసేపు మాత్రం బహిరంగ సమావేశం జరిగింది. తిరువాతి ఏడుగంటలసేపు జరిగిన సమావేశానికి పత్రికా విలేఖరులు హాజరుకావడానికి అనుమతించలేదు.

అల్పసంఖ్యాకవర్గాలు

అధికసంఖ్యాకవర్గం వారు అల్పసంఖ్యాకవర్గాన్ని నిర్మూలించడం సులభమని శ్రీ నెహ్రూ చెప్పారు. కాని అల్పసంఖ్యాకవర్గంవారు అధికసంఖ్యాకవర్గాన్ని నిర్మూలించలేరు. అందుచేత అల్పసంఖ్యాకవర్గాల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరం ఉన్నది. అల్పసంఖ్యాకవర్గాల విషయంలో న్యాయంగా వ్యవహరించడం కాంగ్రెసువారి విధి. పాత పద్ధతులు పునరుద్ధరించినటయితే దేశానికి అధోగతి తప్పదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

హిందూ అధికసంఖ్యాకవర్గం సక్రమంగా ప్రవర్తించడంలేదని తాను అభిప్రాయపడుతున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. పనాతన పద్ధతులు పునరుద్ధరించడానికి ఉద్యమం సాగుతున్నది. ఇది మహా ప్రమాదకరమైనది. ఉర్దూభాష విషయంలో వ్యవహరించిన పద్ధతి తనకు ఇష్టంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ఉర్దూపట్ల ఎవరికి అయినా ఆక్షేపణ ఉండవలసిన అవసరం ఏమిటో తనకు అర్థంకావడంలేదని కూడా ఆయన చెప్పారు.

సోషలిస్టు సమాజవ్యవస్థ

కాంగ్రెసు సంస్థలో తీవ్రమైన అసంతృప్తి కలగడానికి కారణమైన విషయాలలో ఒకటి కాంగ్రెసు సిద్ధాంతాలను లక్ష్యాలను కాంగ్రెసు వారే సరిగా అర్థంచేసుకోవడం పోవడమని శ్రీ నెహ్రూ అన్నారు. కాంగ్రెసులక్ష్యం సోషలిస్టు సమాజవ్యవస్థ నిర్మాణం. ఆ లక్ష్యంపట్ల కాంగ్రెసు వారిలో కొందరికి నమ్మకం లేకపోవడం కోదగినయమని ఆయన చెప్పారు. కాంగ్రెసు వారు ఎప్పటికప్పుడు జరుగుతున్నదంతా తెలుసుకొంటూ మార్పు చెందుతున్న సమాజవ్యవస్థకు అనుగుణంగా వ్యవహరించకపోతే దేశంలోని ప్రజాభిప్రాయంలో వారికి స్థానం లేకుండా పోతుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

పాడువాడాన్ని ఆక్షేపిస్తూ కాంగ్రెసు సభ్యులు కొందరిని మేము అభిప్రాయపడుతున్నట్లు ఒకసారి ఆయన శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. 1920 లో ప్రి

(2 వ పేజీ చూడుడు)

ఈ నెల 20 నుంచి శ్రీ నెహ్రూ విశ్రాంతి

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 10: పదిరోజులపాటు విశ్రాంతి తీసుకొనే ఉద్దేశ్యంతో యీనెల 20 న యిక్కడినుంచి వెళ్ళదలచుకొన్నానని, శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ పార్లమెంటరీ పక్షసభ్యులకు తెలియజేశారు.

ఈ పదిరోజులూను, వీరు కాశ్మీర్, కశ్మీర్, స్వీడన్, లాహౌల్ ప్రాంతాలను దర్శించి, తిరిగి ఢిల్లీ వస్తారు. ఇక్కడ అయిదు రోజులు గడిపిన మీదట హిమాలయాలకు బయలుదేరి వెళ్తారు.

ఈ విశ్రాంతి సమయంలో దక్షిణాదిలోని ఒకటి రెండు పర్వత ప్రదేశాలను కూడా సందర్శించవలసినదిగా కొందరు సభ్యులు సూచించారు. ఈ సమయంలో యీ ప్రదేశాలు బహు రద్దీగా ఉంటాయని చెప్పి, ప్రధాని యీ సూచనను తిరస్కరించారు.

నాలుగైదు మాసాలపాటు దూరంగా ఉండదలచాను

తాత్కాలికంగా కొంతకాలం పాటు పదవీ విరమణ చేయాలని యిటీవల అనుకొన్నప్పుడు ఢిల్లీని వదిలి కాలుగైదు మాసాలపాటు దూరంగా ఉండదలచుకొన్నానని, నేటి పార్లమెంటరీ పక్ష సమావేశంలో శ్రీ నెహ్రూ చెప్పడించారు. ఈ కాలుగైదు మాసాలలోను ఒక నెల రోజులపాటు హిమాలయాలలో ప్రశాంతంగా గడిపి, మిగతా కాలంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించాలని వీరు ఆలోచించారు. అయితే యీ పర్యటనలో ప్రసంగాలు చేసే ఉద్దేశ్యం లేదనీ, కేవలం ప్రజల్లో కలిసి విడిగా తిరగాలని మాత్రమే సంకల్పించుకొన్నానని ప్రధాని తెలిపారు.

దక్షిణాదిన ఉన్నత సాంకేతిక సంస్థ

పశ్చిమ జర్మనీ సహాయం అందే సూచన

న్యూఢిల్లీ, మే 9: పైజ్జానికి వ్యవహారాలమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఇవాళ్ లోక్ సభలో దక్షిణాదిన మద్రాసులో ఉన్నత సాంకేతిక విద్యా సంస్థ ఏర్పాటుకు పశ్చిమ జర్మనీ సహాయం లభించే అవకాశంవున్నట్లు చెప్పారు.

ఈ సంస్థ ఏర్పాటుకుగాను ద్వితీయ ప్రణాళికలో రు 2 కోటు ఏర్పాటుచేసినట్లుకూడా తెలియజేశారు.

భారత్‌కు నిజమైన స్నేహితుడు

ఖాన్ సాహెబ్‌కు పట్టాభి జోహార్లు

హైదరాబాదు, మే 10: డా॥ ఖాన్ సాహెబ్ మృతిపట్ల భారతదేశం, విశ్వవ్యాప్తమైన సౌజన్యభారతదేశం, నిజమైన స్నేహితుని కోల్పోయిందనీ, భారత, పాకిస్థాన్ దేశాలు తమ వివాదాలను పరిష్కరించుకోవటానికి ఆయన సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉండేదనీ మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో డాక్టరు ఖాన్ సాహెబ్, శ్రీ పట్టాభి కలసి పనిచేశారు.

డా॥ ఖాన్ సాహెబ్‌కు, శ్రీ నెహ్రూకు చాలా కాలంగా స్నేహం ఉన్నదనీ, ఈ స్నేహం ఉభయదేశాలకు సంబంధించిన అనేక వివాదాలలో ముఖ్యంగా కాశ్మీర్ విషయంలో పరస్పర నిర్ణయాలకు రావటానికి ఉపకరించేదనీ శ్రీ పట్టాభి తమ సానుభూతి సందేశంలో పేర్కొన్నారు.

తాత్కాలిక అదనపు కరువుభత్యం

ప్రభుత్వ వివరణ

హైదరాబాదు, మే 11: తాత్కాలికంగా ఇటీవల అదనంగా మంజూరు చేసిన రు 5 కరువుభత్యం ఆంధ్ర ప్రాంతంలోని కాపీయిస్టులకూ, ఎగ్జామినర్లకూ (వ్యాయకాళ), తెలంగాణా ప్రాంతంలోని ప్రెసెస్ సర్వర్లకూ కూడా 1958 ఏప్రిల్ మొదటి తేదీనుంచీ వర్తిస్తుందని వివరించారు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఈ తాత్కాలిక రు 5 అదనపు కరువుభత్యం ఏప్రిల్ మొదటి నేదీనే మంజూరయినది.

ఆర్థిక దృక్పథంతో వ్యవహరించడం కాంగ్రెస్ వాదుల లోపమని విమర్శ

ఉద్యోగావకాశాలు తగ్గుతున్నందుకు ఆందోళన

న్యూఢిల్లీ, మే 11: ప్రణాళికకు సంబంధించిన ఆర్థిక విషయాలు ఎంత ముఖ్యమైనవో, ఇతర విషయాలు కూడా అంత ముఖ్యమైనవేనని, కాని కేవలం ఆర్థికవిషయాలకే ప్రాధాన్యం ఇవ్వడం కాంగ్రెస్‌వాదుల ప్రధాన లోపమనీ అఖిలభారత కాంగ్రెస్ సంఘ రహస్య సమావేశంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ స్పష్టంచేసినట్లు తెలుస్తోంది.

నేడు తిరిగి అఖిలభారత కాంగ్రెసుసంఘం సమావేశమై ద్వితీయ ప్రణాళికను పరిశీలించింది. ప్రణాళికాసంఘ, జాతీయ అభివృద్ధి మండలి సిఫార్సులను వీరుపరిశీలిస్తున్నారు. రు4800 కోట్ల ప్రణాళికను రెండుభాగాలు చేయాలని అభివృద్ధిమండలి సూచించింది. ఏదోవిధంగా తగినధనం సంపాదించి, రు 4500 కోట్ల మేరకు ప్రణాళికను అమలుచేయాలనీ, అవకాశంఉంటే తక్కిన రు 300 కోట్ల ప్రణాళికను అమలుజరపాలనీ ఈసంఘం అభిప్రాయపడింది.

నేటి సమావేశంలోకూడా కుల మత తత్వాలను, సంకుచిత భావాలను, రాష్ట్రాభిమానాలను శ్రీ నెహ్రూ దుయ్యబట్టారని తెలిసింది.

ప్రణాళికకు సంబంధించిన ఆర్థిక విషయాలు ఎంత ముఖ్యమైనవో, ఆర్థికేతర విషయాలు సైతం అంతే ముఖ్యమైనవనని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. కాని ప్రణాళికకు సంబంధించి ఇతర విషయాలను విస్మరించి, కేవలం ఆర్థిక విషయానికి ప్రాముఖ్యం ఇవ్వడం కాంగ్రెస్ వాదులలోని ముఖ్య లోపమన్నారు.

"ప్రణాళిక ఎంత ప్రాధాన్యమైనదో ప్రణాళికను అమలుపరచడానికి అనుసరించవలసిన విధానం కూడా అంతే ప్రాధాన్యమైనది. రాష్ట్రాభిమానాలతో ఎవరైనా నిర్ణయాలుచేస్తే, ప్రణాళిక దెబ్బతింటుంది. ఒకరాష్ట్రం దేశాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, కేవలం స్వలాభంతో వ్యవహరిస్తే, ప్రణాళిక అసాధ్యం ఉండదు. వివిధ పథకాలను అమలుచేసేవారు ఎవరికి వారు తమ ఇష్టంవచ్చిన విధానాన్ని అనుసరిస్తే, ప్రణాళికను అమలుపరచడం సాధ్యం కాదు," అన్నారు శ్రీ నెహ్రూ.

ప్రణాళికపట్ల కాంగ్రెస్ వాదులు ఔదాసీన్యంతో వ్యవహరిస్తున్నందుకు శ్రీ నెహ్రూ సంతాపం వెల్లడించారు. ప్రణాళిక లక్ష్యం ఆర్థికాభివృద్ధి మాత్రమే కాక, ప్రజాస్వామ్య విధానాలపై దేశాన్ని సంఘటితం చేయడంకూడానని శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తోంది. కమ్యూనిస్టుల అధికార కేంద్రీకరణ దృష్టికీ, ప్రణాళికా రచయితల దృష్టికీ పొలిక లేదన్నారు. అదే విధంగా సవాలన భావాలను తిరిగి తీసుకురావాలనే వారి దృక్పథానికీ, ప్రజాస్వామ్య విధానంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించేవారి దృక్పథానికీ సంబంధం లేదన్నారు.

ప్రణాళికలో కాంగ్రెసువారికి శిక్షణ

ప్రణాళిక వివిధ దృక్పథాలకు సంబంధించి కాంగ్రెసువాదులకు బోధపరచేందుకు శిబిరాలను, సమ్మేళనాలను ఏర్పాటు చేయాలని ఉత్తర ప్రదేశ్ ప్రతినిధి శ్రీ గోవింద సహాయ్ సూచించారని తెలిసింది. ఇందు వల్ల ప్రణాళికపట్ల కాంగ్రెసుసంస్థ బాధ్యతతో వ్యవహరించవచ్చునని ఆయన అన్నారు. ఈ సూచనకు శ్రీ నెహ్రూ సుముఖంగా ఉన్నారని తెలిసింది.

ఉద్యోగావకాశాలపై సభ్యుల ఆందోళన

ప్రణాళికను సరిదిద్దడంలో ఉద్యోగావకాశాలు తగ్గేటట్లు చూడరాదని చాలామంది సభ్యులు తెలిపారు. వ్యవసాయం కాక మిగిలిన రంగాలలో 790 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించవచ్చునని ప్రణాళికలో మొదట పేర్కొన్నారనీ, కాని ఇప్పుడు అమలుపరచదలచిన రు 4500 కోట్లు ప్రణాళికవల్ల 650 లక్షల మందికి మాత్రమే కొత్తగా ఉద్యోగాలు లభించవచ్చునని ప్రణాళికా సంఘం తెలిపిన అభిప్రాయంపట్ల వీరు ఆందోళన వెలిబుచ్చారు. ప్రణాళికను తగ్గించినా, గృహపరిశ్రమలవల్లా, పనిచేయడానికి ఉత్సాహం కలిగించే లభు పరిశ్రమలవల్లా మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. ఇంతవరకు తాము చేసినవని ఉద్యోగావకాశాలను పెంపొందించడానికి కనీస అవసరాలనైనా తీర్చలేదని ప్రణాళికా సంఘ సభ్యులే అంగీకరించారని వీరు పేర్కొన్నారు.

ప్రభుత్వ దస్తరాలనుబట్టీ, రాజకీయ వాయకుల ఉపన్యాసాలనుబట్టీ కాకతీవ జీవన ప్రమాణం ఆధారంగా సేవా సామాన్యమానవుడు ప్రణాళికను పరిశీలిస్తాడని కొందరిసభ్యులన్నారు. నిరుద్యోగం అధికమైతే, ప్రణాళికపట్ల ప్రజల విశ్వాసం పోవడం తప్పదని వీరు హెచ్చరించారు.

చక్కెర, వస్త్రవ్యాపారాలను ప్రభుత్వం తీసికోవాలి

చక్కెర, వస్త్రవ్యాపారాలను ప్రభుత్వ వాణిజ్యసంస్థ తీసుకోవాలనీ,

(2 వ పేజీ చూడుడు)

ముషీరాబాదు కొట్లాటలో ఎనిమిది మందికి గాయాలు

పెళ్ళి ఊరేగింపు సందర్భంలో సంఘర్షణ

హైదరాబాదు, మే 11: శుక్రవారంరాత్రి ముషీరాబాదులో ఒక మసీదు చేరువలో పెండ్లి ఊరేగింపును ఇద్దరు వ్యక్తులు అటకాయించబోగా జరిగిన సంఘర్షణలో ఎనిమిది నుండికి చిన్నచిన్న గాయాలు తగిలినవి. ఈ సంఘర్షణ సందర్భంలో పోలీసులు ముగ్గురిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

శుక్రవారం రాత్రి తొమ్మిదింటికి ఊరేగింపు మసీదు ఎదుటకు వెళ్లగా మేళతాళాలను మోయించడం ఆపవలసినదిగా ఇద్దరు వ్యక్తులు వాయిద్యగాండ్రను కోరారు. వారు ఆ మాటలను పెడచెవిన పెట్టి అక్కడినుంచి ముందుకు పోగారు. కాని, అట్లా వారు కొన్ని గజాలదూరం పోయేప్పటికల్లా ఆ ఇద్దరూ ఇంకా ఇదరు ముగురు వలుగురితో అక్కడికి వెళ్ళి వెళ్ళినవారిమీద పడ్డారు. ఊరేగింపులో సుమారు వలభై మంది ఉన్నారు. తమమీదికి వచ్చిన వారందరినీ ఊరేగింపులోనివారు తరిమికొట్టారు. ఊరేగింపు ముందుకు సాగింది.

అంతలో అక్కడ దాదాపు ఓ వందమంది చేరారు. పరిగ్గా ఆదే సమయానికి ఒక శివాన్ని తీసుకువస్తున్న ఇంకా కొంతమంది ఆటురావడం జరిగింది. ఈ జట్టులోనివారిని పెండ్లి ఊరేగింపులోనివారు ఆపాలంచేసుకుని శివాన్ని తీసుకువస్తున్నవారిపై రాళ్లు రువ్వడారంభించారు. గలాటా జరిగింది. ఆ ప్రాంతంలోని ఇంకా కొంతమంది అక్కడికి వచ్చి పెండ్లి ఊరేగింపుపై రాళ్ళు రువ్వడారంభించారు.

ఈ సమాచారం తెలియగానే పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ హనుమంతరావు నాయుడు, ముషీరాబాదు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ అబ్రహిమ్ ఆలీ ఇంకా కొంతమంది పోలీసులతో డెప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. ఎల్. థాపర్ అక్కడికి వెళ్లారు. పరిస్థితి పర్యవసానం ఇంకా దేనికో గొడవలు జరగకుండా అరాతి అంతా పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీచేశారు.

శనివారం ఉదయానికి పరిస్థితి అంతా సరుబాటై ఉభయపక్షాల వారూ కలిసిమెలిసి తిరగ వారంభించారు.

ఇతర ఉన్నత అధికారులు వెంటరా నగర పోలీసు కమిషనరు శ్రీ ఎస్. విజయరంగం అక్కడికివెళ్ళి పరిస్థితి సందర్భాలను మార్చారు. ఉభయవర్గాల వాయకులతోనూ సమాలోచనలు జరిపి ఆ ప్రాంతంలో శాంతి సంఘాలను ఏర్పాటుచేశారు.

హైదరాబాదులో వడగాడ్పులు

హైదరాబాదు, మే 11: నిన్న ఈ నగరంలో విపరీతమైన వడగాల్పులు వీచాయి. ఆహ్రతత 41.7 డిగ్రీలవరకు పెరిగింది (107 డిగ్రీల ఫారన్‌హీట్). ఎండాకాలం ప్రారంభమైన తరువాత సమోధిక గరిష్ఠ ఉష్ణోగ్రత ఇదే.

నిన్న సాయంత్రం పొద్దుపోయేవరకు వడగాడ్పులు వీస్తూనే ఉన్నాయి. వాతావరణం పూర్తిగా పొడిగా ఉండటం ఇది రెండవరోజు. మొన్న సమోధిక గరిష్ఠ ఉష్ణోగ్రత 40.7 డిగ్రీలు (105.8 ఫారన్‌హీట్).

శ్రీ అనంతశయనంఅయ్యంగార్

హైదరాబాదు, మే 11: లోక్ సభ ఉపసభాపతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ న్యూఢిల్లీనుంచి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ రెండు రోజులు ఉంటారు.

ఖాన్సార్ నాయకుడు మస్రూకీ అరెస్టు

ఖాన్ సాహెబ్ హత్యపై అటా తెలిపిన సమాచారం ఆధారంగా

కరాచీ, మే 10: డాక్టర్ ఖాన్ సాహేబ్ హత్యపై పరిశోధన జరుపుతున్న లాహోర్ ప్రత్యేక పోలీసులు ఖాన్సార్ నాయకుడు అల్లాం మస్రూకీని, ఆయన అనుచరులు నలుగురిని నిన్న అరెస్టుచేశారు. ఖాన్‌ను హత్యచేసిన అటా మహమ్మద్ తెలిపిన సమాచారాన్ని బట్టి ఈ ఐదుగురినీ అరెస్టుచేశారని తెలుస్తోంది.

పరీక్షా పత్రం కఠినంగా ఉందట!

విరసనగా విద్యార్థుల గైరుహాజరు

అమృతసర్, మే 10: రాష్ట్రపాలనకు సంబంధించిన పరీక్షా పత్రం కఠినంగా ఉన్నదని భావించి [illegible] విద్యార్థులు [illegible] నిరసనగా పరీక్షకు హాజరుకాలేదు. [illegible] నుంచి [illegible] వచ్చాయి.

ఇబ్రాలోని మస్రూకీ గృహంలో ఈ ఐదుగురినీ పట్టుకున్నారు.

అటా మహమ్మద్‌కు చేతు తీవ్రమైన జ్వరం వచ్చినట్లు తెలుస్తోంది. మహమ్మద్‌ను పోలీసులు నిర్బంధంలో పది రోజులపాటు ఉంచవలసిందని లాహోర్ మేజస్ట్రేట్ ఉత్తర్వులిచ్చారు.

పూర్తి దర్యాప్తుకు క్వీజల్‌బాష్ హామీ

ఖాన్ సాహేబ్ హత్య కారణాలను గురించి పూర్తి దర్యాప్తును జరిపామని, పాకిస్థాన్ ముఖ్యమంత్రి క్వీజల్ బాష్ నిన్న లాహోర్‌లో ప్రకటించారు.

రష్యా రసాయనాల పరిశ్రమకు పాశ్చాత్య దేశాల పరికరాలు

తెప్పించాలని శ్రీ క్రుశ్చేవ్ సంకల్పం

మాస్కో, మే 10: పోలిగెట్ రష్యాలో రసాయనాల పరిశ్రమ నిర్మాణానికి కావలసిన పరికరాలలో చెప్పుకోతగ్గన్ని సమయి చేయవలసినదిగా పాశ్చాత్య దేశాలను శ్రీనికితా క్రుశ్చేవ్ కోరదలిచారని కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావడా వ్రాసింది. అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలనుంచే కాకుండా ఆధిక భాగం ఉభయులూ ప్రయోజనకరంగా ఉండేలు తెప్పించాలని ఈ వారం సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం సమావేశంలో ఆ విధంగా శ్రీ క్రుశ్చేవ్ చెప్పారు. బాగా అభివృద్ధి చెందిన దేశాలలో కంటే ఎక్కువగా పాశ్చాత్యనూ కృత్రిమ రసాయనాలను రష్యాలో తయారు చేయడం అంతిమ లక్ష్యమని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు. రష్యాలో రసాయనాల పరిశ్రమ అభివృద్ధికి శ్రీ క్రుశ్చేవ్ పూర్తి ప్రణాళికను వారాలకు పుటలలో ప్రావడా ప్రకటించింది.

తెలంగాణాలో తిరిగే మోటారు కార్లకు పన్ను మినహాయింపు

హైదరాబాదు, మే 11: ఆంధ్ర ప్రాంతంలో నమోదైన తెలంగాణా ప్రాంతంలో కూడా తిరుగుతున్న మోటారు కార్లను, హైదరాబాదు మోటారుబండ్ల రవాణా పన్నునుంచి మినహాయిస్తూ గెజెట్‌లో ఆంధ్రప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. అయితే తెలంగాణాలో నమోదైన ఆంధ్ర ప్రాంతంలో కూడా తిరుగుతున్న మోటారు కార్లపై ఉభయ ప్రాంతాలలో సూచించవలసిన మినహాయింపును మద్రాసు మోటారుబండ్ల పన్నుకు మినహాయించి ఉండేలా తెలంగాణాలో కూడా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. అంటే ఇప్పటి ఉత్తరువుల ఫలితంగా ఒకే రాష్ట్రంలోని ఈ ఉభయప్రాంతాలలోనూ తిరిగే మోటారు కార్లపై రెండు పార్టు పన్ను వసూలుచేసే పద్ధతి రద్దుచేయవలసినదిగా రెండవ శాసనసభ సమావేశాలలో పలువురు సభ్యులు విజ్ఞప్తిచేశారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించి అవసరమైన ఏర్పాటు చేయవలసి ఆర్థిక మంత్రి డాక్టరు కె. బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

సంపాదకునకు లేఖలు

ఏకోపాధ్యాయుల కష్టాలు

ఆర్యా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో, స్కూలు ఫైనల్ పరీక్షయందు ఉత్తీర్ణులైనవారిని ప్రభుత్వం 1956 నుంచీ ఏకోపాధ్యాయ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా నియమిస్తోంది. ఈ పాఠశాలలు మారుమూల గ్రామాలలో ఉన్నాయి. అక్కడ ఈ ఉపాధ్యాయులు పడుతున్న బాధలు చెప్పవలసినవిగా ఉన్నాయి. కొన్ని గ్రామాలు అడవుల మధ్యలో ఉన్నాయి. విషసర్పాలు, క్రూరమృగాలు ఎప్పుడు చంపుతాయో పని చేసే ఉపాధ్యాయులు ప్రాణాలను అరచేతులలో పెట్టుకుని కాలంగడుపుతున్నారు. ఇక గ్రామాలలో అనేక పార్టీలు. ఎవరితో మాటాడితే ఏమి మాడుతుందోనన్న భయం. పిల్లలను బడికిపంపమని గ్రామీణులను అడిగితే, వారి పశువులను కాసేందుకు ఉపాధ్యాయుణ్ణి రమ్మంటారు. ఈ గ్రామాలలో వైద్యసదుపాయాలంటూ ఉండవు.

ఇలాంటి పరిస్థితులలో ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నా, తమఉద్యోగాలు ఏ తీరుగలో పోతాయోనని భయపడక తప్పటం లేదు. వీరి పరిస్థితులకు తోడు కుటుంబభారం కూడా హెచ్చు. ప్రభుత్వం ఈ ఉపాధ్యాయులకు ఒక సంవత్సరంపాటు ఉపాధ్యాయ శిక్షణగరిపి, శిక్షణకాలంలో రు. 67 చొప్పున జీతాలు ఇవ్వాలనీ, శిక్షణానంతరం కనీసం రు. 100 చొప్పున ఇవ్వాలనీ విజ్ఞప్తిచేస్తున్నాను.

కె. శ్రీరామారావు,
(పూసపాటిపాలెం.)

* * *

జగ్గయ్యపేటలో విద్యుద్దీపాలు

ఆర్యా, జగ్గయ్యపేట పంచాయతీకి ప్రభుత్వం 800 విధిదీపాలు మంజూరు చేశారు. ఈ పథకం చాలా భాగం అమలుజరిగి క్రిందటి సంవత్సరం ఆగస్టు నెలలోనే విధిదీపాల ప్రారంభోత్సవం చేశారు. ఇంకా 64 దీపాలు అమర్చవలసివుంది. ఈమధ్య యీ 64 దీపాలలోను 48 దీపాలకు కొన్ని వీధులలో స్తంభాలు వేసి విద్యుచ్ఛక్తిని ప్రసారం కూడా చేశారు. కాని విచిత్రమేమంటే యీ స్తంభాలకు యింతవరకు దీపాలు మాత్రం అమర్చలేదు. ఈ విషయంలో విద్యుచ్ఛక్తి అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసుకున్నా యింతవరకు పని జరుగలేదు. ఎప్పుడో పాతిన యీ స్తంభాలకు విధిదీపాలను కూడా పంచాయితీవారు పథకం ప్రకారం అమర్చివుంటే, యిప్పుడు ప్రసారమవుతున్న విద్యుచ్ఛక్తివలన ప్రజలకు పంచాయితీకి వదుపాయము కలగటమేగాక ప్రభుత్వమునకు ఆదాయము కూడా వుండేది.

ఇదిగాక కొన్ని ముఖ్యమైన బజార్లలో కొద్దు మధ్యలో పైన వ్రేలాడే "మెర్క్యురీ వేపరు" దీపాలను యెక్కడెక్కడ వేయాలో పంచాయితీవారు 1955 లోనే పథకం యిచ్చారు. వాటికోసం స్తంభాలుపాతి ఎంతకాలం గడచిపోతున్నా యింతవరకు దీపాలను మాత్రం అమర్చలేదు. ఈ స్వల్పవసులను పూర్తిచేయటంలో జరుగుతున్న అంతులేని ఆలస్యం అత్యంత విచారకరం.

ఇప్పటికైనా తమశ్రద్ధతీసుకొని పైన చెప్పిన విధిదీపాలను తక్షణం యేర్పాటు చేయించవలసినదిగా విద్యుచ్ఛక్తి అధికారులను కోరుతున్నాను.

దోరేపల్లి లక్ష్మీపతి,
సమాజశేఖర,
(జగ్గయ్యపేట పట్టణకాంగ్రెసుసంఘం)

* * *

అడవుల దీవి గ్రామ రైతుల దుస్థితి

ఆర్యా, కేవలం తాలూకా అడవుల దీవి గ్రామం కూచిలాడి కాలువకు చివర ఉన్నది. ప్రతి సంవత్సరం ఈ గ్రామంలోని భూములకు కాలువనీరు సక్రమంగా పరఫరా కాక రైతులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తోంది.

ఈ సంవత్సరం కాలువనుమరమ్మతు చేసారనీ అందుకు కావలసిన ధనం గుంజారు అయిందనీ, గండివ పంటకు నీరు పరఫరా కాగలదనీ పెద్దలు వేసిన దరిమిలా అధికారులు తెల్పారు. ఈ కారణంవల్ల రైతులు భూములకు నీరు పెటలేదు. పేరుగొప్ప పెరు వేసిన వారు పూర్తిగా నష్టపడ్డారు.

కాలువ మరమ్మతు ఇంత వరకు ప్రారంభం కాలేదు. అదలు ఈ సంవత్సరానికి మరమ్మతు పనులు నిలిపివేసినట్లుగా కూడా వదంతులు వ్యాపించాయి. అడవుల దీవి గ్రామానికి ఎనువున ఉన్న కోనపాలెం గ్రామానికి ఈ కాలువనుండి జరిగే కాలువను మాత్రం మరమ్మతు చేశారు. దీని ఫలితంగా అడవుల దీవి గ్రామానికి ఈ ఎడు ఒక్క చుక్క నీరు కూడా పరఫరా కాలేదు. కాలువ పంట పక్క పడినా, కాలువ త్రవ్వినట్లయితే బ్రతుకుతుందని రైతులకు నిరాశ కలిగింది. ఇకాలంలో కాలువ మరమ్మతు చేయించి, నీరు పరఫరా చేస్తారనీ అనుకుంటే, ఈ ఏడు కాలువమరమ్మతు అనుకోవలసి వస్తుంది.

అధికారులు ఈ విషయం కొంచెం వివరించి చెప్పగలరు. కాలువను మరమ్మతు చేయించి, రైతులకు నీరు పరఫరా చేయించి, వారి పంటలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అడవుల దీవి: ఒక రైతు.

పాకిస్తాన్‌కు అమెరికా యుద్ధ విమానాలు

ఢిల్లీ వర్గాలలో సంతాపం

న్యూఢిల్లీ, మే 10: పాకిస్తాన్‌కు వచ్చేఏడాది జాబులు జెట్ బాంబర్ విమానాలు, 1960 లో మరికొన్ని సరఫరా చేయడానికి అమెరికా అంగీకరించినదనేవార్త ఇక్కడివారికివిచారం కలిగించినది.

పాకిస్తాన్ చాలాకాలంగా తనకు జెట్ బాంబర్లు ఇవ్వమని అమెరికాను కోరుతున్నది. చివరికి పాకిస్తాన్ కోరికను అమెరికా అంగీకరించడానికిగల కారణాలు ఏమైనప్పటికీ అమెరికా నిర్ణయం మూలంగా భారత పాకిస్తానులమధ్య వైషమ్యం పెరగవచ్చునని ఇక్కడివారు భావిస్తున్నారు. ఈనెల మధ్యంమాలంగా ఇప్పటికే భారతదేశం రక్షణకుగాను భరించలేనంత ఖర్చు పెట్టవలసి వస్తున్నది.

వ్యాఖ్యానించ ఖుర్రానిరాకరణ

కరాచి, మే 10: వచ్చేఏడాది ఆఖరిలోగా అమెరికా పాకిస్తాన్‌కు జెట్ బాంబర్లు సరఫరా చేసుందంటూ వాషింగన్ నుంచి వచ్చిన వార్తలు గురించి ప్రతికా విలేఖరులు ప్రశ్నించగా "ఈ దశలో ఆ వార్తలుగురించి వ్యాఖ్యానించగోరడంలే"దని పాకిస్తాన్ రక్షణశాఖ మంత్రి శ్రీ ఎమ్. ఎ. ఖుర్రో ఈ వేళ చెప్పారు

పార్లమెంటు సోపలిస్టువర్గ నాయకత్వం

శ్రీ పి. వి. జి. రాజు రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 10: పార్లమెంటులోని సోషలిస్టువర్గ నాయకత్వానికి లోగడ తాము చేసిన రాజీనామాను శ్రీ పి. వి. జి. రాజు ఉపసంహరించుకున్నారు.

నిన్న పార్లమెంటులోని సోషలిస్టు సభ్యులు సమావేశమై, శ్రీ రాజు రాజీనామాపత్రాన్నిగూర్చి సమగ్రంగాను, నిష్కపటంగాను చర్చ జరిపారు. చివరకు రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ రాజుకు ఏకగ్రీవంగా విజ్ఞప్తిచేశారు.

ఇటీవల షేర్ నూటిలో సోషలిస్టుపక్ష సంవత్సరాంతి మహాసభ జరిగినప్పుడు, శ్రీ పి. వి. జి. రాజు పార్లమెంటులోని సోషలిస్టువర్గనాయకత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన శ్రీయుతులు ఎం. గోవిందరెడ్డి, ఎ. చిత్తన్ గారలను పార్లమెంటరీ సోషలిస్టువర్గంలో సభ్యులుగా చేర్చుకున్నారు.

స్వప్రయోజనాలకోసం విద్యార్థులవినియోగం

కూడదని రాజకీయ పక్షాలకు వినోబాజీ హితవు

ఆదిలాబాదు, మే 10: రాజకీయ పక్షాలు స్వప్రయోజనాలను సాధించుకునేందుకు విద్యార్థులను వినియోగించుకోవటం మానాలని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ హితవుచెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "విద్యార్థులు రాజకీయ సిద్ధాంతాల ప్రభావానికి లొంగిపోయినట్లయితే వారిలో స్వతంత్రంగా ఆలోచించే శక్తి నశించి, మానవ పురోభివృద్ధికోసం, సంతోషంకోసం కృషి చెయ్యలేకపోతారు. వారి మనస్సులపై ఎలాంటి వత్తిడి కలిగించకుండా, స్వేచ్ఛగా వికసించేట్లు చేయవలసిన బాధ్యత మనమీద లేదా?"

"పరీక్షా పత్రాలు కఠినంగా ఉన్నాయనే నెపంతో ఇటీవల పల్లగొండ, ఔరంగాబాదు పట్టణాలలో విద్యార్థులు రాళ్లు రువ్వటానికి పూనుకున్నట్లు వార్తలు వచ్చాయి. కొల్హాపూర్‌లో నేనొక సభలో ఉపన్యసిస్తూండగా ఒక యువకుడు గొడవచేశాడు. నిజానికి ఈ సంఘటనలను గూర్చి ఆశ్చర్య పడవలసిన పనిలేదు. ఈ యువకులంతా హింసాయుత వాతావరణంలో చిక్కుకుని ఉన్నారు. స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో వాటిన విత్తినాలవల్ల లభించిన పంటనే ఈ నాడు అనుభవిస్తున్నాం."

"స్వతంత్రదేశంలో ప్రజలు తమ బాధ్యతలను గుర్తించక పోయినట్లయితే, పెద్ద, పెద్ద మొత్తాలను పోలీసు శాఖ మీద ఆయుధాలమీద వెచ్చించవలసి ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతాయి. దేశంలో పరిస్థితులు ఇకముందు కూడా ఇప్పటివలెనే ఉంటే అంతరంగికంగా శాంతి భద్రతలకు ప్రమాదం సంభవించి, చివరకు స్వాతంత్ర్యాన్నే కోల్పోవలసి వస్తుంది అనుకుంటాను."

"ఏడు సంవత్సరాల క్రితం ప్రజలు పక్షోపక్షాలు నిదానంతప్పక నిరాదరణ చూపేవారు. ఇటీవల అన్ని రాజకీయపక్షాలు, కేంద్రప్రభుత్వం, కేంద్ర అభివృద్ధి శాఖలు గ్రామాభివృద్ధి కార్యక్రమానికి ప్రముఖమైన పాత్ర ఉన్నట్లు గుర్తించాయి."

కేరళను నిలుపుకుంటే కమ్యూనిస్టులు అదృష్టవంతులే

భారతదేశంలో అధికారంచేపట్టే అవకాశంలేదని శ్రీ నెహ్రూ వివరణ

లండన్, మే 10: భారతదేశంలో కమ్యూనిజం అధికారాన్ని హస్తగతం చేసుకోగలుగుతుందనే సూచనను న్యూఢిల్లీలోని "డెయిలీ టెలిగ్రాఫ్" పత్రిక ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడిన సందర్భంలో ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు తోసివేశారు.

"డెయిలీ టెలిగ్రాఫ్" పత్రిక ప్రత్యేక ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ ఈ కింది సమాధానాలు చెప్పినట్లు ఆ విలేఖరి వ్రాశాడు: "ఇప్పటికంటే కమ్యూనిస్టులకు దేశంలో ఎక్కువ ప్రాబల్యం లభించకపోయినా, కాంగ్రెసు ఇప్పటికంటే బలహీనమై పోతుందా అన్నదే నేటి ప్రధానసమస్య. ఇక ఇరవై యేళ్ళల్లో ఇక్కడ ఏమి జరిగేది ఎవరూ జోస్యం చెప్పలేరు. అయితే అద్యతన భారతికి సంబంధించినంతవరకూ, ఇతర ప్రాంతాలకు తమ ప్రాబల్యాన్ని వ్యాపింపచేయడం సంగతి ఎట్లా ఉన్నా, కేరళలో తమకు లభించిన అధికారాన్ని కమ్యూనిస్టులు నిలబెట్టుకో గలిగితే అక్కడికి వారు అదృష్టవంతులేనని నా అభిప్రాయం. ఇటువంటి ప్రమాదం ఇప్పటికి ఇప్పుడే వచ్చే అవకాశమేమైనా ఉన్నదా అనే పరిశీలన సందర్భంలో పశ్చిమ బెంగాలు సంగతి ఇంకా కచ్చితంగా చెప్పలంటే కలకత్తానగరం సంగతి వస్తుంది. ఆ నగరమంతా కాందిశీకులు మయం. వారిలో రాజకీయాందోళన. ఇదే నాకు పీడకలగా ఉంటోంది."

"కమ్యూనిస్టుల ఆశయాలలో చాలా వాటితో మాకు తిగాదా ఏమీ లేదు కాని, వారు అనుసరించే పద్ధతులు ముఖ్యంగా బలప్రయోగం అనేది మాకు చాలా అభ్యంతరకరమైనది."

"పోతే కాంగ్రెసులో ఇప్పుడు వచ్చిన పెద్ద చిక్కుల్లా చాలాకాలంగా అధికారంలో ఉంటూండడమే. కొన్ని రాష్ట్రాలలో మేము ఓడిపోతామేమోనన్నది ఆందోళన పడవలసిన సమస్య కాదు; కాసవసభలలో సంఖ్యాబలం సంపాదించడంకోసం ఇతర పక్షాల సహకారాన్ని మేము కలుపుకోకతప్పని స్థితి ఏర్పడటమే అసలు సమస్య"

"కాస్తయినా విశ్రాంతి కోసం నేను హిమాలయాలకు వెళ్ళడం అనే సమస్యయే లేదు. కాకపోతే కొంత కాలం పాటు ప్రధాన మంత్రి విధులనుంచి వైదొలగితే హాయిగా ఉంటుందని అనిపించింది. దానినిగురించి ఆలోచించినకొద్దీ ఇంకా ఇంకా ఆకర్షణీయంగా కనిపిస్తోంది ఆ అభిప్రాయం నాకు. అయితే కొన్ని నెలలపాటు నేను విశ్రాంతి తీసుకోడం అనేది సాధ్యంగా కనిపించలేదు. ఇప్పటి ఏర్పాట ప్రకారం ఒక నెలరోజులు విశ్రాంతిగా కొండలలో తిరిగి మళ్ళీ ఇక్కడికి వస్తాను."

ఆ తరువాత కాశ్మీరు సమస్య సంగతిని ప్రస్తావించి ఇది కేవలం ఒక్క కాశ్మీరుకు మాత్రమే సంబంధించిన సమస్య కాదనీ, మొత్తం హిందూ-ముస్లిమ్ సమస్య అంతా ఇందులో ఉన్నదనీ శ్రీ నెహ్రూ అన్నారట.

షేక్ అబ్దుల్లా అరెసు సంగతి ముందుగా మీకు తెలుసా? అని అడుగగా శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారట: "అట్లా జరగబోతోందని నాకు తోచి ఉండవచ్చు. వాస్తవానికి ఆ సంగతి ముందు నాకు చెప్పలేదు. ఇక్కడ మేము ఇటువంటి వ్యవహారాల సందర్భంలో చాలా సున్నితస్థితిలో ఉంటాము. వీలైనంతవరకూ తోక్యం కలిపించుకోకుండా ఉండడానికి యత్నిస్తాము."

అయితే షేక్ అబ్దుల్లా అరెసు వ్యవహారాన్ని మీరు ఆమోదించారా అని అడుగగా శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారట: "నేనే చాలాసార్లు అరెసయినాను; అరెసులంటే నాకు చాలా అసహ్యం అని మీరు అనుకోవచ్చు. షేక్ అబ్దుల్లాను మొదటినారి అరెసు చేసినప్పుడే నేను విరమించుకున్నాను. మళ్ళీ ఇప్పుడు విరమించుకోంటున్నాను. అయితే షేక్ అబ్దుల్లాను అరెసు చెయ్యడానికి కారణాలూ-సాక్ష్యాలూ ఉండి ఉండవచ్చు. వాటిని ప్రకటించవచ్చు."

కాశ్మీరు సమస్య త్వరగా పరిష్కారమయ్యే అవకాశం కనిపించడం లేదని ఈ ఈవిలేఖరితో శ్రీ నెహ్రూ అన్నారట. పాకిస్తాన్ నాయకులలో కొందరు ఇటీవల చేసిన ప్రకటనలు ఈ సమస్య సత్వర పరిష్కారానికి దోహద మిచ్చేవిగా లేవంటూ శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా చెప్పారట: "వారి ప్రకటనలను బట్టీ మా స్టేటుకాశ్మీరికోసం పంజాబ్, బెంగాలులలో కొన్ని ప్రాంతాలు కూడా తమకు రావాలని వారు అంటున్నట్లు తేలుతున్నది. ఇటువంటి ధోరణే ఇంకా నాగిపోతే నీ దేశం విచ్ఛిన్నమైపోతుంది."

పెత్తందారీ ధోరణి: నెహ్రూ తీవ్ర విమర్శ

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసుసంస్థ సామ్యవాదాన్ని తన లక్ష్యంగా నిర్ణయించుకొన్నది, సామ్యవాదం నెలకొల్పడానికి కాంగ్రెసు కంకణం కట్టుకొన్నది.

అయితే కాంగ్రెసు ఈ విషయంలో ఒక సిద్ధాంతానికి కట్టుబడి మార్పు చెందకుండా ఉండడం మంచిది కాదు. భారతదేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా ప్రజలు గడించిన అనుభవంవల్ల నేర్చుకొనవలసి ఉన్నది. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా సామ్యవాదం రూపొందించవలసి ఉన్నది. భారతదేశంలో సామ్యవాదం అధికారం అంతా ఏకోలదిమంది చేతుల్లోనో కేంద్రీకృతం కావడానికి దారితీయడం తనకు ఇష్టంలేదని శ్రీ నెహ్రూ చెప్పారు. పారిశ్రామిక వ్యవస్థను సామ్యమైనంతవరకు సహకార పద్ధతిపై నిర్మించాలని, అధికారం చాలావరకువికేంద్రీకృతం కావాలని కోరుతున్నటు ఆయన చెప్పారు. అయితే పరిశ్రమలను క్రమబద్ధంగా నిర్వహించడానికి ప్రభుత్వానికి అధికారం ఉండడం అవసరం.

నియంతృత్వం

వామపక్షం కాని దక్షిణపక్షం కాని నియంతృత్వం చలాయించడం తనకు ఇష్టంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే ఆ రెంటిలోను ఏదో ఒకటి కోరుకొనవలసిన అగత్యం ఏర్పడితే, ఇష్టంలేకపోయినప్పటికీ వామపక్ష నియంతృత్వాన్నే కోరుకొనగలనని ఆయన సూచించారు.

అభ్యర్థుల ఎన్నిక

కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభ్యర్థులను ఎన్నుకొని ఆయా నియోజకవర్గాలపై వారిని బలవంతంగా రుద్దినదనిని కొందరు సభ్యులు అధిక్షేపించారు. ఏ నియోజకవర్గంపైనా ఒక అభ్యర్థిని బలవంతంగా రుద్దడం తనకు ఇష్టంలేదని శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే స్థానికులు ఎన్నుకొనే అభ్యర్థులు "శక్తిసామర్థ్యాలు కలిగినవారు అయిఉండాలని ఆయన సూచించారు.

ప్రదేశ్ సంఘాల్లో పెత్తనం

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల్లో పెత్తనం చలాయించేవారు ఉండరాదని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షులలోను కార్యదర్శులలోను మార్పు రావడం అవశ్యకం. ఈ పదవులను ఎవరూ శాశ్వతం తీసుకోనకూడదు—కొందరు వ్యక్తులు చాలాకాలం ఆపదవులు నిర్వహించడం తగదు.

ప్రదేశ్, జిల్లా కాంగ్రెసుసంఘాల అధ్యక్షులు పాలన సంబంధమైన వ్యవహారాలలో కోక్యం చేసుకోవడాన్ని శ్రీ నెహ్రూ గర్హించారు. ప్రదేశ్ సంఘాల అధ్యక్షులకు గౌరవ ప్రపత్తులు ఉండడం అవసరమే. కాని పాలనాధికారం ముఖ్యమంత్రుల చేతుల్లో ఉన్నదనే విషయాన్ని విస్మరించరాదు.

ఈనాడుకూడా కాంగ్రెసే దేశంలో కెల్లా ఉత్తమమైన రాజకీయసంస్థ. లక్ష్యాలసాధనకు పవిత్రమైన పద్ధతులు మాత్రమే అవలంబించాలని కాంగ్రెసు ఏనాడూ చెబుతున్నది. ప్రజా జీవన రంగంలో ఉన్నతమైన ప్రమాణాలను అనుసరించి వ్యవహరించడానికి కాంగ్రెసువారు ఎల్లప్పుడూ కృషి చేయాలని శ్రీ నెహ్రూ పిజ్ఞప్తిచేశారు. గత వైభవాన్ని స్మరించుకొంటూ ఔదాసీన్యం వహించడానికి వీలులేదు. నవభారతి నిర్మాణానికి క్రమించి కృషి చేయవలసి ఉన్నది.

ఈ వేళ మాట్లాడినవారిలో ప్రముఖులు శ్రీ కె. హనుమంతయ్య, శ్రీమతి సుభద్రాజోషీ, శ్రీ ఎన్. వి. గాడిల్, శ్రీ జి. ఖాండల్యా, శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ టి. సుబ్రహ్మణ్యం, శ్రీ డి. తిమయ్య, శ్రీ మహీజ్కా, శ్రీ ఎస్. బి. మైతీ, శ్రీ ఎమ్. బాపినీడు, శ్రీమతి సీతాయాధ్ వీరు, శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ కె. వి. త్రిపాఠీ, శ్రీ జీవకీనందన్ నారాయణ్, డాక్టర్ పశినాతిపట్టాల్, శ్రీ కమల్ నయన్ బజాజ్, డా॥ సంపూర్ణానంద్.

హనుమంతయ్య విమర్శ

పార్టీ నెనందిన వ్యవహారాల నిర్వహణంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం అధికంగా జోక్యం చేసుకొంటున్నదని, కొందరివంటి చేతుల్లో అధికారం కేంద్రీకృతమై ఉన్నదని శ్రీ హనుమంతయ్య చెప్పారు. కాంగ్రెసు అధ్యక్షుడు కార్యనిర్వాహకవర్గ సభ్యులను నియమించే పద్ధతి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. కార్యవర్గ సభ్యులలో కనీసం సగంమందినియమించాలని ఆయన కోరారు.

కాంగ్రెసునాయకులను శ్రీ గాడిల్, శ్రీమతి సుభద్రాజోషీ, ప్రణాళికశాఖ ఉపమంత్రి కాంగ్రెసు 'సోషలిస్టు ఫోరం' ప్రముఖ సభ్యుడు అయిన శ్రీ ఎస్. ఎస్. మిశ్రా తదితరులు విమర్శించారు. పార్టీలో సిద్ధాంతరీత్యా ఏకీభావం ఏకమత్యం పెంపొందాలని శ్రీ మిశ్రా సూచించారు. అనేకవర్గాల వారిలోకూడిన సంస్థ కాంగ్రెసు. శ్రీ నెహ్రూ, పండిత పంత్, శ్రీ మొరార్జీదేశాయి మున్నగు నాయకులు పార్టీకి సంబంధించిన వ్యవహారాల్లో అధికంగా పాల్గొనాలని శ్రీ మిశ్రా చెప్పారు. అదేసమయంలో శ్రీయుతులు నెహ్రూ, దేబర్, పంత్, మొరార్జీదేశాయిల చేతుల్లో నాయకత్వం కేంద్రీకృతం కాకుండా మాడాలని ఆయన హెచ్చరించారు. ఇతరులు కూడా ఉన్నతమైన స్థానాలు అలంకరించడానికి అవకాశాలు ఉండాలని శ్రీ మిశ్రా చెప్పారు.

అధికారం అంతా కాంగ్రెసుపార్టీకే ఉండాలని, ఏకోలదిమంది వ్యక్తుల చేతుల్లోనో ఉండరాదని శ్రీ గాడ్గిల్ చెప్పారు.

కాసవసభల ఎన్నికలకు అభ్యర్థులను ఎన్నుకొనే పద్ధతిని శ్రీమతి సుభద్రా జోషీ విమర్శించారు. అభ్యర్థుల ఎన్నిక పద్ధతి జటిలంగా ఉండరాదని, కాంగ్రెసు కార్యకర్తలకు కాంగ్రెసు సిద్ధాంతాలు బోధించి శిక్షణ గరపడానికి ఏర్పాట్లు చేయాలని ఆమె చెప్పారు.

నాయకుల ప్రసంగాలు

కాంగ్రెసు అగ్రనాయకులు బహిరంగంగా తమ ఇష్టం వచ్చినట్లల్లా మాట్లాడుతూ ఉండడాన్ని డాక్టర్ సంపూర్ణానంద్ విమర్శించారు. నాయకులు తమ ఆలోచనలను బహిరంగం చేయడమే నేడు కాంగ్రెసులో ఉన్న లోపాలకు కారణమని ఆయన చెప్పారు. సామ్యవాదం విషయంలో కమ్యూనిస్టులు ప్రజాపోలిసుల దృక్పథాలకు కాంగ్రెసు దృక్పథం భిన్నమైనదని తెలుస్తున్నట్లు డాక్టర్ సంపూర్ణానంద్ చెప్పారు.

కాంగ్రెసు సంస్థలలో ఈనాడు ఏర్పడిన చిక్కులకు 'భావనకు, కార్యాచరణకు ఉన్న భేదమే కారణమని శ్రీ ఆల్వా చెప్పారు. మహాత్మాగాంధీ నాయకత్వం క్రింద ప్రజాజీవన రంగంలోను, వ్యక్తుల జీవితాలనుకూడా ఉన్నతమైన ప్రమాణాలకు అనుగుణంగా వ్యవహరించడం జరిగినది. ప్రజాజీవనరంగంలో ప్రవర్తనకు వ్యక్తుల జీవితానికి మధ్య తేరకట్టడమే ఇప్పుడు జరుగుతున్నది. ఇలాంటి భేదం పశ్చిమ దేశాల్లో పాధ్యమే. కాని ఈ దేశంలో ఇది కాంగ్రెసు నైతిక పతనానికి తీగదికకు చిహ్నమని సామాన్యప్రజలు తెలుస్తున్నారని శ్రీ ఆల్వా చెప్పారు.

ఔదాసీన్యం

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రస్తుత పరిస్థితులపట్ల ఔదాసీన్యం వహిస్తున్నదని శ్రీమతి సుచేతా కృపలానీ ఆరోపించారు. ఆందోళన చెందవలసిన అవసరమేమీ లేదు. అయినా అధిష్ఠానవర్గం వారు చురుకుగా వ్యవహరించవలసిన అవసరంమాత్రం ఉన్నది. కాంగ్రెసు సంస్థలో ఉన్న ప్రధానమైన లోపాలను పరిశీలించి వాటిని తొలగించడానికి అవసరమైన చర్యలు సూచించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని శ్రీమతి కృపలానీ కోరారు.

క్రమశిక్షణకు భంగం కలిగిన సందర్భాలలో అధిష్ఠానవర్గంవారు మొదలకుండా కూర్చున్నారని శ్రీ కమల్ నయన్ బజాజ్ నిందించారు.

ఒక సందర్భంలో కేవలం నియమాలు ఉల్లంఘించినకారణంచేత బొంబాయిలో శ్రీ నారీమన్ విషయంలో అధిష్ఠానవర్గం కఠినమైన చర్యలు జరిపిన సంగతి ఆయన గురుకు తీసుకొని వచ్చారు. డాక్టర్ ఖరేవలె ఉన్నత పదవులు అలంకరించినవ్యక్తుల విషయంలో కాని, శ్రీ సుభాష్‌చంద్ర బోసువంటి అగ్రనాయకుల విషయంలో కాని చర్యలు జరపడానికి అధిష్ఠానవర్గం లోగడ సందేహించలేదు. కాని ఈనాడు క్రమశిక్షణ భగ్నమైనది. జన సామాన్యంతో అనుబంధం పెంపొందించుకొనడానికి ఉద్యమం ప్రారంభించాలని శ్రీ బజాజ్ చెప్పారు.

ఇప్పటి పరిస్థితి కొనసాగితే కాంగ్రెసు భవిష్యత్తు అంధకార బంధురం అవుతుందని బొంబాయి ప్రతినిధి శ్రీ హఫీజ్ కాజీ హెచ్చరించారు.

పాలనాధికారం నిర్వహించేశాఖకు, పార్టీ కార్యకలాపాలు నిర్వహించే శాఖకు సమన్వయం కుదరకపోవడం కొందరు సభ్యులు చెప్పారు. ప్రభుత్వాధికారులకు, సామాన్య ప్రజలకు మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడవలసిన అవసరంకూడా ఉన్నదని వారు చెప్పారు.

'ఆశాభావం'

పార్టీ వ్యవహారాలు సంబంధించిన వ్యవహారాలు గురించి సభ్యులు చాలా సూచనలు చేశారని, "సభ్యులుఆశాభావంతో తమ తమ ప్రాంతాలకు తిరిగివెళ్ళగలరని ఈ వేళ సమావేశం ముగిసిన తరువాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

రహస్య సమావేశంలో చర్చలు గురించి వ్యాఖ్యానించమని కోరగా ఆయన నవ్వి ఊరుకున్నారు.

సభ్యులుచేసినసూచనలను కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం పరిశీలించగలదని, కార్యవర్గం మే 14, 15 తేదీలలో ఇక్కడ సమావేశంఅవుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్ నారాయణ్ చెప్పారు.

మోహన్‌లాల్ గౌతమ్ కారు అటకాయింపు

జామీనుపై శాసనసభ్యుని విడుదల

అలీఘర్, మే 11: అలీఘర్ జిల్లాలో ఐహన్ గ్రామంలో జరిగిన సంఘటన సందర్భంలో అరెసుఅయిన ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ రాంప్రసాద్ దేశ్‌ముఖ్‌ను, ఐహన్‌లోని రాధేలాల్ ఇంటర్మీడియేట్ కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎల్. పి. కాశ్‌ను, కార్యదర్శి శ్రీ విక్రంసింగ్‌ను నిన్న జామీనుపై విడుదలచేశారు.

ఉత్తరప్రదేశ్ సహకార నీతిపాలనల శాఖమంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతం కారును మే 6 వ తేదిని ఆ గ్రామంలో అటకాయించి చుట్టుముటిన సంఘటన సందర్భంలో వారిని అరెసుచేయడం జరిగినది. మరి దాదాపు 80 మంది పారిపోయారు.

యూనియన్ సర్వీస్ కమీషన్ వ్యక్తిత్వపరీక్షలు

న్యూఢిల్లీ, మే 10: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే వ్యక్తిత్వ పోటీల మంచి, చెడ్డలనుగురించి రాజ్యసభ ఇవాళ చర్చించింది.

సర్వీస్ కమీషన్ ఇటీవల సమర్పించిన నివేదికను పరిశీలించే సందర్భంలో ఈ ప్రస్తావన వచ్చింది. పరీక్షకు వచ్చే అభ్యర్థులను, మారుమూల ప్రశ్నలు కుదిలి తెలివితక్కువ ప్రశ్నలు అడుగుతున్నందుకుగాను, కొందరుసభ్యులు కమిషన్‌ను విమర్శించారు. ఒక అభ్యర్థియొక్క వ్యక్తిత్వాన్ని పరీక్షించేందుకు మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని దేనినైనా రూపొందించాలని వీరు సూచించారు.

డాక్టర్ నిహార్ రంజన్ రే (కాంగ్రెసు) ఈ చర్చను ప్రారంభిస్తూ, ఇప్పుడు జరుగుతున్న మౌఖిక పరీక్షలు, అభ్యర్థుల యోగ్యతా యోగ్యతలను నిర్ణయించేందుకు పూర్తి దృష్టాంతం కాలేవన్నారు. అయితే వీటిని ఎత్తివేయాలని చెప్పలేదంటూ, యీ పరీక్షలకు అంతి ప్రాధాన్యాన్ని యివ్వరాదని మాత్రమే సూచిస్తానని డాక్టర్ రే అన్నారు.

ముఖాముఖిని జరిపే పరీక్షలకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని యివ్వకూడదనీ, అయితే అభ్యర్థియొక్క సూక్ష్మబుద్ధి, మూలాలు అభిరుచులు, మేధాసంపత్తిని నిర్ణయించటానికి మాత్రం యివి అవకాశంకల్పిస్తాయని శ్రీ పి. యన్. సప్రూ తెలిపారు.

ఈ వ్యక్తిత్వ పరీక్షలకు ఒక కనీస అర్హతను నిర్ణయించాలని పండిత హృదయ్ యన్. కుంజ్రూ కోరారు.

విద్యాప్రమాణాలు పడిపోతున్నందుకు శ్రీ కుంజ్రూ, డాక్టర్ రే గార్లు ఆందోళన వ్యక్తం చేశారు.

చర్చకు విదేశాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. యన్. దాతార్ సమాధానం చెప్పూ, విద్యాప్రమాణాల విషయంలో, విద్యాశాఖ, కేంద్రీయాంగశాఖ, రెండూ కూడా, తగు చర్యలు తీసు

రెండు దశలుగా సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ

జాతీయాభివృద్ధి మండలి నిర్ణయాలు

హైదరాబాదు, మే 10: ఢిల్లీలో ఈ నెల 8, 9 తేదీలలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశం నిర్ణయాలకి అనుగుణంగా సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ వ్యవస్థనూ, పద్ధతినీ రెండు దశలుగా విభజించి ఉత్తరువులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపించారు.

ఇప్పటి ఉత్తరువుల ప్రకారం మొదటిదశ పథకాలు అయిదు సంవత్సరాలకు. 12 లక్షల ఖర్చుతో అమలు జరుగుతవి. రెండవదశలో మూడు సంవత్సరాలలో రు. 9 లక్షల ఖర్చుతో పథకాలను అమలు జరుపుతారు.

ఇప్పుడు అమలులో వున్న పద్ధతి ప్రకారం, జాతీయ విస్తరణ కార్యక్రమాలదశ, సమాజాభివృద్ధి దశలలో మూడు సంవత్సరాలు పథకాలు అమలు జరుగుతవి. ఇక ఆ తరువాతి దశలో వ్యవస్థ నిర్ణయం లేకుండా ఎన్ని సంవత్సరాలైనా పథకాలు అమలు జరగవచ్చు.

సమాజాభివృద్ధి శాఖ వార్షిక సభ

ఈనెల 20 నుంచి 24 దాకా

హైదరాబాదు, మే 10: సమాజాభివృద్ధిశాఖ ఉద్యోగుల వార్షిక సభ ఈ నెల 20 నుంచి 24 దాకా రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో జరుగుతుంది. అన్ని రాష్ట్రాల ప్రతినిధులనూ సభలకు ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్.పి. పాయ్, ప్రణాళికలశాఖ కార్యదర్శి శ్రీ పి. నరసింహం, వైద్యశాఖ డైరెక్టరు మేజరు ఇ. ఎన్. రావు, సైనిక పరిపాలనా శాఖఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ గుంటూరు సింహాద్రి, మహిళాసంక్షేమశాఖ డైరెక్టరు, తదితరులు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ఈ సభలకు వెళ్తారు.

నిరాయుధీకరణం

ఐసెన్‌హోవర్‌కు తిరిగి కృష్చెవ్ లేఖ

వాషింగ్టన్, మే 10: నిరాయుధీకరణ విషయంలో సోవియెట్ ప్రధాన మంత్రి శ్రీ నికితాక్రుష్చెవ్ పంపిన కొత్త సందేశాన్ని ఇక్కడి సోవియెట్ రాయబారి శ్రీ మైఖేల్ మ్యెనికోవ్ ఈ వేళ అమెరికా విదేశాంగశాఖకు అందజేశారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఏప్రిల్ 28 వ తేదీని పంపిన లేఖకు ఇది సమాధానమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. ఆ లేఖలో నిరాయుధీకరణ పర్యవేక్షణకు సంబంధించిన సాంకేతిక విషయాలపై చర్చలు ప్రారంభించడానికి అంగీకరించమని శ్రీ ఐసెన్‌హోవర్ విజ్ఞప్తిచేశారు.

సాంకేతిక విషయాల పరిశీలన ప్రారంభించడానికి ముందుగా రాజకీయ విషయాలపై ఒప్పందం జరుగుకోవాలని సూచిస్తూ శ్రీ క్రుష్చెవ్ లోగడ ఆ ప్రతిపాదనను నిరాకరించారు. శ్రీ క్రుష్చెవ్ ఆ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ఏప్రిల్ 28 వ పంపిన లేఖలో శ్రీ ఐసెన్‌హోవర్ కోరారు.

శ్రీ క్రుష్చెవ్ లేఖను తరుమా చేయడం జరుగుతున్నదనీ దానిని పరిశీలించిన తరువాతే కొని వ్యాఖ్యానించడం జరుగదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

రష్యా-యుగోస్లావ్ సిద్ధాంతాల విభేదాలు

టిటోషిలావ్ పర్యటన రద్దయ్యే సూచన

బెల్‌గ్రేడ్, మే 10: యుగోస్లావియా-సోవియెట్ రష్యాల సిద్ధాంతాలలో ఇటీవలవచ్చిన విభేదాల పర్యవసానంగా రష్యా అధ్యక్షుడు మార్షల్ క్లిమెంటీ వోరోషిలావ్ ఇప్పటి యుగోస్లావియాకు వెళ్ళే అవకాశం లేదని సోవియెట్ వర్గాలవారు నేటి రాత్రి అన్నారు. యుగోస్లావియాలో రష్యా అధ్యక్షుని పర్యటన లేపటినుంచీ ప్రారంభం కావలసి ఉన్నది.

లోగడ ప్రకటించినట్టు ఈ నెలాఖరులో పోలెండ్‌లో శ్రీ టిటో పర్యటించే అవకాశం అంతగా కనిపించడం లేదని యుగోస్లావియాలో వర్గాలవారు చెప్పారు. పరిస్థితి చాలా విషమంగా ఉన్నదని ఈ వర్గాలవారు రహస్యంగా అన్నారు. అయితే ఈ విభేదాలవల్ల ప్రస్తుతానికి తీవ్రంలో మాత్రం మార్పేమీ రాలేదు.

ఉదాహరణకి ఏప్రియాలో జరిగిన కమ్యూనిస్టు సమావేశంలో ఒక భవనంలో శ్రీ టిటో ఉన్నారు. బెల్‌గ్రేడ్‌లోని భారత రాయబారి గౌరవార్థం విందులు ఇవ్వడానికి ఏర్పాటులు చేసారు. [illegible] ఆయనకు ఆహ్వానం పంపారు. [illegible] ఆ ఉత్సవాన్నికూడా మార్చుకున్నారని తెలుస్తున్నది.

పదేళ్లనాటి తగాదాల పరిష్కారం

పెదలంబ గ్రామస్థుల కృషి

నారవకోట, మే 7: జాతీయ విస్తరణ కేంద్రం ఆధ్వర్యాన 50 మంది గ్రామనాయకులకు వ్యవసాయంలో ప్రత్యేక శిక్షణ శిబిరం పెదలంబలో నిర్వహించారు. కేంద్రం ఉద్యోగుల విజ్ఞప్తిని పురస్కరించుకుని గ్రామస్థులు పదేళ్లుగా తమలోఉన్న తగాదాలు రద్దుచేసుకుని రాజీపడ్డారు. అంతా శిబిర నిర్వహణకు తోడ్పడ్డారు.

శ్రీ వి. గోపాలరావు స్వాగతమిచ్చారు. శ్రీ లంకులపూడి రామమూర్తి నాయుడు పతాకం ఎగరవేశారు. శ్రీ ప్రవాయ జేశ్వరశాస్త్రి శిబిరాన్ని ప్రారంభిస్తూ జాతీయ విస్తరణ, సమాజాభివృద్ధి, కార్యక్రమాలు వివరించారు. వ్యవసాయం, పశుసంపద అభివృద్ధికి, జరుగుతున్న కృషి సమీక్షించారు. శ్రీ ఇన్నారెడ్డి శిబిర లక్ష్యాలు తెలిపారు.

శ్రీ లంకులపూడి లక్ష్మణదాసు గ్రామకక్షల నిర్మూలనకు గ్రామవాసులు తోడ్పడాలని కోరారు. శ్రీ యేసుదాసు ప్రాముఖ్యం వివరించారు. శ్రీయుతులు బి. చంద్రరావు, జి. శేషగిరిరావు, టి. కృష్ణమూర్తి, పేలురకం వ్యవసాయ పద్ధతులు, కంపోస్టు ఎరువు తయారీ, తేనెటీగల, కోళ్ళ, పశువుల పెంపకం, మొదలగు వాటిని గురించి ఉపన్యసించారు. ప్రదర్శనలద్వారా రైతులకు బోధించారు. జిల్లా పశుసంరక్షణాభివృద్ధి ఉద్యోగి శ్రీ జి. సీతారామమూర్తి పశుసంపదపై ఉపన్యసించారు. గ్రామనాయకులు శ్రీయుతులు ప్రగడ అప్పలనరసయ్య, గోపాలస్వామి, బృందావనమిశ్రా సలుపు అప్పలస్వామినాయుడు, యల్. వి. రామం, తమ అనుభవాలు వెల్లడించారు.

శ్రీ యు. రామారావు నాయకత్వాన విద్యార్థుల శ్రమదానం జరిగింది. రాత్రి నృత్య, విన్యాస, నాటక, ప్రదర్శనలు జరిగినవి.

అధికోత్పత్తికి గ్రామీణుల కృషి

కళా వెంకట్రావు విజ్ఞప్తి

అమలాపురం, మే 7: రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు 8 వ తేదీన తణిపర్రు పంచాయతీ భవనాలకు ప్రారంభించేశారు. ఈ భవనాలకు రు. 8 వేలు ఖర్చయింది. శ్రీ పి. వి. నరసింహారావు పతాకోత్సవం చేశారు. శ్రీ పి. సత్యనారాయణరాజు అధ్యక్షతి వహించారు.

గ్రామపంచాయతీ స్వాగతపత్రాన్ని శ్రీ కె. అచ్యుతరామయ్య, ప్రాథమికోపాధ్యాయుల స్వాగతపత్రాన్ని శ్రీ అవిడి గజేంద్రుడు చదివారు.

శ్రీ వెంకట్రావు ప్రసంగిస్తూ శ్రీ వీరన్నవంటి ప్రముఖ రాజకీయ కార్యకర్తలు తణిపర్రు నియమమన్నారు. గ్రామస్థులు అధికోత్పత్తికి కృషి చేయాలని, వారు ముందుకు రాకపోతే దేశాభివృద్ధి కుంటుపడుతుందని హెచ్చరించారు. శ్రీ కె. వీరన్నచౌదరి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ కె. శేషగిరిరావు మంత్రికి అతిథ్యమిచ్చారు.

కట్టుంగలో ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి మంత్రి ప్రారంభించేశారు. శ్రీ బి. ఎ. సోమయాజులు స్వాగతమిచ్చారు.

రావులపాడులో కూడా ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి శ్రీ వెంకట్రావు ప్రారంభించేశారు. శ్రీ యన్. పుండరీకాక్షుడు స్వాగతమిచ్చారు. తాలూకా ఉపాధ్యాయుల తరఫున శ్రీ కె. లక్ష్మీనారాయణ స్వాగతపత్రం సమర్పించారు.

బడపాలెంలో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభించేశారు. శ్రీ డి. నరసింహమూర్తి స్వాగతమిచ్చారు.

గుంటూరులో కార్మిక నాయకుల అరెస్టు

బస్సుల ఎదురుగా పికెటింగ్ చేసినందుకు

గుంటూరు, మే 10: రోడ్డు రవాణా బస్సుల ఎదురుగా పికెటింగ్ చేసి, ప్రయాణికులను బస్సులలోకి ఎక్కకుండా నిరోధించినందుకు కార్మిక నాయకులు శ్రీయుతులు ఆంజనేయశర్మ, పాంబోవరావు, షేక్ మస్తాన్‌లను ఈ వేళ పోలీసులు అరెస్టుచేశారు. వీరు మునుపు గుంటూరుజిల్లా మోటారు కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు.

ఇటీవల ఒక బస్సు, ప్రమాదానికి గురికావు సందర్భంలో దాని డ్రైవరును ఉద్యోగంలోంచి తొలగించడం జరిగింది. ఆ డ్రైవరును తిరిగి పనిలోకి తీసుకోవలసిందని కార్మికులు కార్మిక నాయకులు ఇప్పుడీ సత్యాగ్రహం ప్రారంభించారు. అరెస్టు అయిన పై [illegible] కార్మిక నాయకులు [illegible] మరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

కొత్తపేట పంచాయతీ నూతన భవనాలు

కళా వెంకట్రావుచే ప్రారంభోత్సవం

అమలాపురం, మే 7: కొత్తపేట పంచాయతీ నూతన భవనాలకు మంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రారంభోత్సవం చేసూ అభివృద్ధి మండలులు ఏర్పాటు చేయడంతో పంచాయతీల బాధ్యతలు ఎక్కువవుతున్నాయని, వాటిని ధైర్యంగా స్వీకరించి జిల్లాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపేట అభివృద్ధి కేంద్రాన్ని రాష్ట్రానికంతకు ఆదర్శప్రాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ పి. సత్యనారాయణరాజు అధ్యక్షతి వహించారు. పంచాయతీ స్వాగతపత్రాన్ని శ్రీ డి. వీరభద్రం, చదివారు. శ్రీ జయంతి సూర్యనారాయణ పద్యాలు చదివారు.

తరువాత "కొనూరి అప్పలరాజు స్మారక" పిలల పాఠశాలకు శ్రీ వెంకట్రావు ప్రారంభం చేశారు. బోర్డు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. సుబ్బారాయుడు స్వాగతమిచ్చారు. శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతి వహించారు.

మంత్రి ప్రారంభం చేసూ ఒక విద్యార్థి స్మారకార్థం ఈ పాఠశాల నిర్మించడం ముదావహమన్నారు అప్పలరాజు మంచి గుణాలను, అలవాటను, విద్యార్థులు నేర్చుకోవాలని కోరారు.

శ్రీ వేదుల వెంకట్రావు పద్యాలు చదివారు. శ్రీ యం. సుబ్బారాయుడు వందన మర్పించారు.

అభివృద్ధి కేంద్ర కార్యాలయ భవనానికి శ్రీ కళా వెంకట్రావు శంకుస్థాపన చేశారు. శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతి వహించారు. శ్రీ డి. వీరభద్రం, నివేదిక చదివారు.

మంత్రి సమాజాభివృద్ధి కార్యకలాపాల ఆశయాలు వివరించి ప్రజా సహకారం అర్థించారు.

తణుకు పురపాలక సంఘం

ఏర్పాటుచేసే సంకల్పం

హైదరాబాదు, మే 10: పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు, పుదిపర్రు కర్రావారి సవరం పంచాయతీ ప్రాంతాలను కలిపి తణుకు పురపాలక సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని సంకల్పించారు. పైన వివరించిన పంచాయతీల ప్రాంతాలలోని కాపురస్థులలో ఎవరికైనా అందుకు ఆభ్యంతరం ఉంటే, పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి అరు వారాలలోగా హైదరాబాదులోని స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శికి ఆ అభ్యంతరాలను తెలియచెయ్యాలి.

ఇతర రాష్ట్రాలలో పన్నుల పద్ధతి

తెలుసుకువచ్చే యత్నం

హైదరాబాదు, మే 10: పన్నుల విధానం, పరిపాలనా నిర్వహణపద్ధతి, అభివృద్ధి కార్యక్రమాల సంగతి సందర్భాలు తెలుసుకువచ్చేందుకు కేరళ, మైసూరు, మదరాసు రాష్ట్రాలలో, ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని స్వతంత్ర శాసనసభ్యులు జూన్ మొదటి తేదీనుంచి మూడు వారాలు పర్యటిస్తారు. ఒక్కొక్క రాష్ట్రంలో వారం రోజులుంటామని, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు జరిపిన సంస్కరణలను తెలుసుకువస్తామని శాసనసభలోని స్వతంత్రపక్షం నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చెప్పారు.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాదు, మే 10: విశాఖపట్టణంలోని రక్షణ శాఖ సివిలియన్ విభాగం ఉద్యోగుల సంఘం శ్రీయుతులు జి. రాములు, ఎ. చంద్రారావుగారలు అధ్యక్ష కార్యదర్శులుగా కార్మిక సంఘాలచట్టం ప్రకారం నమోదయినది.

శ్రీయుతులు జి. వెంకటస్వామి, వి. అరుణారావుగారలు అధ్యక్ష కార్యదర్శులుగా హైదరాబాదునగర అభివృద్ధి మండలి కార్మికుల సంఘం కార్మిక సంఘాల చట్టం ప్రకారం నమోదయినది.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆహారపదార్థాల పరీక్ష

హైదరాబాదు, మే 10: జాగ్రత్తకోసం ఆంధ్రప్రదేశ్‌లోని ఆహారధాన్యాలు దుకాణాలనుంచి ఆహారపదార్థాల నమూనాలను, పరీక్ష చెయ్యడానికి, ఆరోగ్యశాఖ అధికారులు తీసుకొంటున్నారు.

కేరళలో ఇటీవల విషంకలిసిన ఆహారపదార్థాలలో కొన్ని అక్రమ మార్గాలలో ఈ రాష్ట్రానికి కూడా వచ్చిఉండవచ్చునని అంటున్నారు. అనుమానం ఉన్న దుకాణాలను అక్కడక్కడగా తనిఖీ చేసి వాటిలోని ఆహారపదార్థాల నమూనాలను పరీక్షకు చేయవలసిన పరిశీలనాలయానికి సంపవలసినదిగా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

ఒరిస్సాలో ప్రభుత్వం ఏర్పాటుకు పరిషత్ నాయకులకి అవకాశం

కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల మద్దతుపై హామీ

పూరీ, మే 10: ఒరిస్సాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు గల అవకాశాలనుగురించి శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ ఆర్. యన్. సింగ్ దేవ్‌తో గవర్నరు శ్రీ సుక్థాంకర్ నేడు సంప్రదించారు. సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగేదీ, లేనిదీ తెలపడానికి ఈయనకు మంగళవారం సాయంకాలంవరకూ గడువు ఇచ్చారు.

మంత్రివర్గం అనుసరించవలసిన కార్యక్రమంపై ప్రజా సోషలిస్టు, గణతంత్రపరిషత్ నాయకులు ఒప్పందానికి వచ్చారు. అలాంటి ఏ మిశ్రమ ప్రభుత్వాన్నయినా సమర్థిస్తామనీ, కాని ప్రభుత్వంలో చేరమనీ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ప్రకటించింది.

శ్రీ సింగ్ దేవ్ శాసనసభలో గణతంత్ర పరిషత్ నాయకుడు. ఈ పార్టీ సభ్యులు 45 మంది ఉన్నారు.

రెపు ఉదయం పదిగంటలకు తమను కలిసికోవలసిందని శాసనసభ ప్రజాసోషలిస్ట్‌పార్టీ నాయకుడు శ్రీ రవీంద్ర మోహన్ దాస్‌ను గవర్నర్ కోరారు. ఈ పార్టీసభ్యులు శాసనసభలో 11 మంది ఉన్నారు.

రాష్ట్ర శాసనసభలో ఇప్పుడు వివిధ పార్టీలబలాలు ఇలా ఉన్నాయి: ఇప్పుడు 138 మంది సభ్యులు ఉన్నారు. ఇంకా రెండుస్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ మధ్య గెలిచిన రెండు స్థానాలతోను కాంగ్రెస్‌కు చెందినవారు (సభాపతికాక) 65 మంది ఉన్నారు. గణతంత్రపరిషత్ 45; ప్రజా సోషలిస్టులు 11; కమ్యూనిస్టులు 8; జార్ఖండ్ 5; స్వతంత్రులు 1; సోషలిస్టు 1. తక్కిన ఇద్దరిలోను సభాపతి ఒకరు; ఈ మధ్య ఉపమంత్రి పదవినుండి బర్తరఫ్ అయిన శ్రీ అనూప్ సింగ్ దేవ్ రెండవవారు.

స్వతంత్రసభ్యుడు శ్రీ నిత్యానంద మహాపాత్ర తమపార్టీని సమర్థిస్తానని హామీ ఇచ్చినట్లు పరిషత్ నాయకులు అంటున్నారు. ఈయనతో కలిసి పరిషత్‌కు ఓటింగ్ బలం 65 అవుతుంది. సోషలిసుసభ్యుడు ఏలాంటి వాగ్దానం చేయలేదు.

జార్ఖండ్ పార్టీసభ్యులతో సంప్రదింపులు జరపాలని పరిషత్, ప్రజాసోషలిస్టుపార్టీలు భావిస్తున్నాయి. ఇంతవరకూ శ్రీ మెహతాబ్ మంత్రివర్గాన్ని జార్ఖండ్ పార్టీ సమర్థించింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ జైపాల్ సింగ్ నుండి తమకు సూచనలు అందవలసి ఉన్నదని శాసనసభ జార్ఖండ్ పార్టీ నాయకుడు శ్రీ సుందర మోహన్ హేంబ్రం తెలిపారు. ఐతే పరిషత్, ప్రజాసోషలిస్టు పార్టీల మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు.

రాజభవన్‌నుండి ప్రకటన

రాజభవన్‌నుండి ఈ రాత్రి వెలువడిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు: "శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు మహారాజా ఆర్. యన్. సింగ్ దేవ్‌తో గవర్నరు శ్రీ వై. యన్. సుక్థాంకర్ నేడు కబురు పంపారు. సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగేదీ, లేనిదీ, తమకు మంగళవారం సాయంకాలంలోగా తెలియజేయవలసిందని శ్రీ దేవ్‌ను గవర్నరు కోరారు. తమను సమర్థించే సభ్యుల జాబితానుకూడా అందజేయవలసిందని శ్రీ సింగ్ దేవ్‌కు తెలిపారు."

ఈ నెల 9 వ తేదీన శ్రీ హరేకృష్ణ మెహతాబ్ గవర్నర్‌ను కలిసికొని, ముఖ్యమంత్రి పదవికి రాజీనామాను అందజేశారనీ, దీనిని గవర్నరు పరిశీలిస్తున్నారనీ రాజభవన్‌నుండి మరో ప్రకటన వెలువడింది. ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేవరకూ ప్రభుత్వాన్ని నడపవలసిందని శ్రీ మెహతాబ్‌ను గవర్నరు కోరారనీ, ఇందుకు ఆయన అంగీకరించారనీకూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పరిషత్, ప్రజాసోషలిస్టు పార్టీల ఒప్పందం

ప్రభుత్వం ఏర్పాటుపై గణతంత్ర పరిషత్, ప్రజాసోషలిస్టుపార్టీలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య విషయాలు ఏడు ఉన్నాయి. (1) భూసంస్కరణలు: గరిష్ఠప్రమాణం 15 ఎకరాలు. తక్కిన భూమి పంపకం, రాష్ట్రంఅంతటా ఒకే తరహాగాఉండే సమంజసమైన శిస్తు విధింపు; (2) ప్రజాస్వామ్యపద్ధతులపై గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేస్తూ అధికార వికేంద్రీకరణ; అంచలి శాసనాన్ని తిరిగి అమలుచేయడం; (3) పరిపాలనలో పొదుపు, నిరాడంబరత్వం, పరిపాలనా నిర్వహణ, న్యాయశాఖలను ప్రత్యేకించడం, లంచగొండితన నిర్మూలనసంఘం ఏర్పాటు; (4) మంత్రుల జీతాలు రు. 500 కు తగ్గింపు; (5) పేద, మధ్యతరగతి ప్రజలకు భారంలేకుండా పన్నువిధాన సవరణ; (6) ఆదివాసుల, హరిజనుల ఆర్థిక సాంస్కృతిక రంగాలలో అభివృద్ధికి చెందేందుకు ప్రత్యేక కృషి; (7) క్రమంగా మద్యపాననిషేధం అమలు.

గణతంత్ర పరిషత్ నాయకుడు శ్రీ ఆర్. యన్. సింగ్ దేవ్, ప్రజా సోషలిసుపార్టికి చెందిన శ్రీ యన్. ఖుంతియా చేసిన సంయుక్త ప్రకటనలో పైఅంశాలను తెలిపారు.

ప్రజాస్వామ్య, సోషలిసు సిద్ధాంతాలపై విశ్వాసంగల అభ్యుదయ పక్షాలన్నీ, పార్టీలాభాలను పరిగణించకుండా, రాష్ట్రశ్రేయానికి సుస్థిర ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనలో తోడ్పడవలసిందిగా వీరు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు పార్టీ మద్దతు

న్యూఢిల్లీ, మే 10: కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ఒరిస్సాలో గణతంత్ర పరిషత్, ప్రజాసోషలిసుపార్టీలు ఏర్పాటుచేసే ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ సమర్థిస్తుందని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది. ఈ రెండు పార్టీలూ ఏర్పాటుచేసిన కార్యక్రమం ప్రజావసరాలతో రేచ్చదిగాఉన్నదనీ, ఐతే దినిలో ప్రజలు కోరుతున్న మరికొన్నింటిని చేర్చవలసి ఉన్నదనీ కమ్యూనిస్టుపార్టీ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇది వరలో తాము జల్లడించిన సూత్రాల ననుసరించి గణతంత్ర పరిషత్ ఉంటే ఏ మిశ్రమ ప్రభుత్వంలోనూ కమ్యూనిస్టుపార్టీ చేరదనికూడా తెలిపారు. కాని ప్రజల అవసరాలను తీర్చే కార్యక్రమాన్ని రూపొందించడంవల్ల పరిషత్, ప్రజాసోషలిస్టు పార్టీలు ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని తాము సమర్థిస్తామన్నారు.

హనుమంతరావు సంఘం నివేదిక

ప్రచురించేట్టు చేసే కృషి

హైదరాబాదు, మే 11: హనుమంతరావు సంఘం నివేదికను ప్రచురించి, అందులోని సిఫారసులను అమలు జరుపవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేందుకు త్వరలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచెయ్యాలని హైదరాబాదు నగరంలోని కార్మికసంఘాలు నిర్ణయించినవి. పూర్వ హైదరాబాదు ప్రభుత్వం 1958 లో హనుమంతరావు సంఘాన్ని ఏర్పాటు చేసింది. హోలీసిక్కా రద్దువల్ల కార్మికుల జీవన ఖర్చులలో వచ్చే ఎగుడు దిగుళ్ళను నివారించేందుకు వినియోగపడే పద్ధతులను సిఫార్సులకు చేయవలసినదిగా హనుమంతరావు సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కనీసవేతనం రు 32 గా ఉండాలనీ కనీసం రు 40 కరువుభత్యం ఇవ్వాలనీ హనుమంతరావు సంఘం సిఫార్సు చేసింది. పబ్లిక్ వర్క్సు శాఖ, కెమికల్స్, సర్కార, విద్యుచ్ఛక్తి, నీటిసరఫరాశాఖ కార్మికులూ, వస్త్రాలూ, పొగాకు, గాజు, సిమెంటు పరిశ్రమల కార్మికుల స్థితిగతులను ఈ సంఘం పరిశీలించింది.

అధినాయక సమావేశం చర్చలలో పట్టుదలలు

నెహ్రూ విచారం: పరిస్థితులకు అనుగుణంగా మారాలని హితవు

న్యూఢిల్లీ, మే 10: అధినాయక సమావేశంకోసం జరుగుతున్న సంప్రదింపుల్లో పట్టుదలలు అంతకంతకు అధికం అవుతున్నందుకు శ్రీ నెహ్రూ విచారం ప్రకటించారు.

ఈ దురుసుతనము ఉభయ పక్షాలలోను వృద్ధి చెందుతున్నదని కాంగ్రెస్ పార్లమెంటరీపక్ష సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని తెలియజేశారు. ఈ సమావేశం రహస్యంగా జరిగింది.

ఈ లక్షణాలు మంచికోసంకాదనీ, పైగా యిది ముందుజరుగనున్న సమావేశంలో విశ్వాసాన్ని సన్నగిల్ల చేయగలదనీ భావిస్తున్నట్లు శ్రీ నెహ్రూ వెల్లడి చేశారు.

నేటి పార్టీ సమావేశంలో అధినాయక సమావేశం మినహా యితర అంతర్జాతీయ విషయాలను వేటినీ ప్రధాని ప్రస్తావించలేదు.

భారత జాతిపరిస్థితులకు, ప్రస్తుతభావాలకు అనురూపమైన సామ్యవాదవిధానం కోసం తీవ్రంగా కృషిచేయాలని పార్టీ సమావేశంలో నొక్కి చెప్పారు. ప్రధాని ఒక అరగంటసేపు ప్రసంగించారు.

శ్రీ నెహ్రూ యింకా యీవిధంగా చెప్పినట్లు తెలుస్తున్నది. 'ఈ దేశంలో మనము తీసుకొనివిరాదలచిన సామ్యవాదం, బిర్రబిగుసుకొని ఉండకుండా పరిస్థితులకు అనుగుణంగా రూపకల్పన చేయటానికి తిగిఉండాలి. సహకార సేద్యం గూడా, ప్రజల అభీష్టానుసారంగా నడిపిస్తేనె విజయవంతం అవుతుంది.

'సామ్యవాదంపట్ల మన వైఖరి, 'కేవలం సిద్ధాంతాలకు అంటిపెట్టుకొని ఉండాలని లేదు. భారతిసమాజం రోజు రోజుకు మారుతున్నది. ఇదివరలో పాఠశాలల ముఖము ఎట్లాంటిదో ఎరుగని పిల్లలు, యిప్పుడు పాఠశాలలకు వెళ్తూ సమాజ స్వరూపాన్నే పూర్తిగా మార్చివేస్తున్నారు. ఇంజనీరింగు, తదితర సాంకేతిక విద్యలు అమోఘంగా అభివృద్ధి చెందటంమూలంగా యింతవరకు వ్యావసాయిక దేశంగా ఉంటూవచ్చిన భారతదేశం, క్రమంగా పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థవైపు పయనిస్తున్నది. ఇదంతా చూస్తే భారతీయుల మానసిక స్వరూపమే అతి శీఘ్రంగా పరిణామం చెందుతున్నట్లు స్పష్టం అవుతుంది. సమాజ వికాస కేంద్రాలు, జాతీయ విస్తరణ కార్యక్రమాలు గూడా భారతజన స్వరూపాన్ని తీర్చిదిద్దటంలో బాగా దోహదం కల్పిస్తున్నవి.

పురాణాలు కాలానుగుణంగా మారాలి

కాబట్టి నేటి సమాజం త్వరితగతిని మార్పు చెందుతున్నప్పుడు, భిన్నభిన్నాలుగల వ్యక్తులు పరిస్థితులకు అనుగుణంగా తమ పద్ధతులను మార్చుకోటానికి ప్రయత్నించాలి. కొంతకాలం క్రితం మారిపోతున్న యీ సమాజంలో సరి మతి తత్వాలవంటి పాతకాలపు పునరుద్ధరణోద్యమాలకు ఎంతమాత్రం తావులేదు.

జెకోస్లావేకియా ఉదాహరణ

తరువాత జెకోస్లావేకియానుఉదాహరించి, సోవియట్ పద్ధతిలో సమిష్టి సేద్యాన్ని అవలంభించిన యీ దేశం, క్రమంగా తన పరిస్థితులకు అనుగుణమైన స్వంత విధానాన్ని రూపొందించుకోవలసి వచ్చిందని ప్రధాని తెలిపారు. సామ్యవాదం ఏ విధమైన మార్పులు లేకుండా ఒక పద్ధతిలో ఉండే వీలు లేదని సోవియట్ నాయకులే గుర్తించారన్నారు. మాస్కో వెళ్ళినప్పుడు సామ్యవాదంలో అనేక రకాలు ఉన్నట్లు, తాను మాస్కో వెళ్ళినప్పుడు శ్రీ బుల్గానిన్ చెప్పి ఉన్నారని శ్రీ నెహ్రూ వెల్లడి చేశారు.

'వేరు వేరు విధుల సామ్యవాదాలున్నట్లు ప్రముఖ సోవియట్ నాయకుడు అంగీకరించటం అదే ప్రథమం. అంతకుముందు సామ్యవాదానికి ఒకే ఒక మార్గం మాత్రం ఉన్నదనీ, అది సోవియట్ పంథాయేననీ, రష్యా నాయకులు చెప్పుచూవచ్చారు. ఈ అంశాన్ని వైవాగూడా తరువాతి ఆమోదించింది. కాబట్టి యీ విషయంలో పిడివాదం పనికిరాదు.' అని పేర్కొన్నారు.

ప్రధాన సచేతక్‌గా సత్యనారాయణ్ సిన్హా

ఇంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హాను పార్టీ ప్రధాన సచేతక్‌గా తిరిగి నియమిస్తూ శ్రీ నెహ్రూ ఒక ప్రకటన చేశారు. శ్రీయుతులు ఎస్. ఆర్ రాజే, యు. యస్. మల్లయ్య, ఆర్. యస్. దోగ్రాలను ఉప ప్రధాన సచేతక్‌లుగా నియమితులైనారు. మొదటి యిద్దరు లోక్ సభకు, మూడవసభ్యుడు రాజ్యసభలోను సచేతక్‌లుగా పని చేస్తారు.

ఖాన్ సాహెబ్ మృతికి సంతాపం

సమావేశం ప్రారంభం కాగానే డాక్టర్ ఖాన్ సాహెబ్ మృతికి సంతాపం వెల్లడిస్తూ పార్టీ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. తీర్మానాన్ని శ్రీ నెహ్రూ ప్రతిపాదించగా, సభ్యులు అందరూ ఒక నిమిషంసేపు మౌనం వహించి, డాక్టర్ ఖాన్ సాహెబ్ స్మృతికి భక్తిశ్రద్ధాంజలి సమర్పించారు.

రాష్ట్రంలో వ్యాధులు

ప్రభుత్వ సమీక్ష

హైదరాబాదు, మే 10: ఏప్రిల్ 26వ తేదీతో పూర్తి అయిన వారంలో రాష్ట్రంలో వ్యాధులస్థితిపై ప్రభుత్వం ప్రచురించిన సమీక్షా ప్రకారం బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలలో మశూచివ్యాధిఉన్నది. విశాఖతాలూకాలో ఈ వ్యాధి 12 మందికి రాగా ముగ్గురు మరణించారు. బాపట్ల, వినుకొండ తాలూకాలలోనూ, కూచర్లపల్లి తాలూకాలోనూ ఈ వ్యాధి 26 గురికి రాగా అయిదుగురు మరణించారు. కృష్ణాజిల్లా దివితాలూకాలో నలుగురికి మశూచి వచ్చింది. కావలి తాలూకాలో ఒకరికి మశూచివ్యాధి వచ్చింది. ఆదోని తాలూకాలో పదిమందికి మశూచి రాగా ఒకరు మరణించారు. ఆదోని, నంద్యాల త

టెండరు నోటీసు

ముట్లూరు పంచాయితీబోర్డు

1. మూలపల్లె చెరువుపై కల్వర్టుకట్టుటకు ఎస్టిమేటు 2000/- డిపాజిట్టు 100/- టెండరు నీలు కవరు. 14-5-58 ఉ॥ 10 గంటలకు తెరువబడును. వివరములకు :

పాలెం కొండయ్య,
ప్రెసిడెంటు.

ముట్లూరు, (P. O.),(Via) చేబ్రోలు, గుంటూరుజిల్లా, 8-5-58

కావలెను

షెర్మన్ మెమోరియల్ గర్ల్స్ హైస్కూలు, చిట్టూరు, ఆంధ్రప్రదేశ్. పై స్కూలులో పనిచేయుటకు తగిన అర్హతలు గల యీ క్రింది లేడీ టీచర్లు కావలెను. (i) ఫస్ట్ గ్రేడ్ తమిళ పండితురాలు (ii) తెలుగు లెఖరు అండ్ సెన్సు టీచర్; (iv) తమిళ పోషల్ స్టడీస్ టీచర్. కరెస్పాండెంటుకు యోగ్యతాపత్రములతో దరఖాస్తుచేస్తూ, ఇన్స్పెక్టరెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్సు, సెకండ్ సర్కిల్, నెల్లూరు వారికి కూడా దరఖాస్తు కాపీ పంపవలెను.

కాకినాడ మెడికల్ కాలేజి మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ

(రిజిస్టర్డ్)

శ్రీరామనగర్, కాకినాడ, తూర్పు గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్

నోటిఫికేషన్

1958 జూలై నుండి ఆంధ్ర యూనివర్శిటీ మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్. కోర్సు బోధించుటకై కాకినాడ మెడికల్ కాలేజి, కాకినాడలో ప్రారంభించి, అందు ప్రీ క్లినికల్ డిపార్టుమెంట్లు యేర్పాటు చేయబడును. ఈ కాలేజి తాత్కాలికంగా ఆంధ్రయూనివర్శిటీకి అనుబంధమై వుండగలట్లు ప్రారంభింపబడుచున్నది. ఇంకుకై దరఖాస్తు చేయబడియున్నది. ఆంధ్రయూనివర్శిటీలో బి.ఎ. పి.సి III వ గ్రూపుగా ఇంటర్మీడియెట్ లేక అందుకు సమానమైన పరీక్షగాని అయిన వారు యీ కాలేజీలో ప్రవేశమునకు అర్హులు. దరఖాస్తు ఫారములకు, ఇతర వివరములకు రెండు రూపాయలు విలువ గల పోస్టల్ ఆర్డర్లు, లేక పోసు బిల్లులు, స్వంత అడ్రసుగల కవరు జతపరుచునూ యీ క్రింది సంతకముదారుకు వ్రాసి పొందవచ్చును.

ఎం.వి. కృష్ణారావు, బి.ఏ; ఎం.బి.బి.ఎస.
డైరక్టర్.
మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిస్టర్డ్)
5-5-1958.

"ఆంధ్రమహిళాసభ, నర్సింగ్ హోమ్"

తెలుగులో కనీసము VIII తరగతి పరీక్ష అయి, 17 సం॥ నిండి 30 సం॥లు నిండక వుంటూ ఆక్సిలరీ నర్సు-మిడ్ వైఫ్ కోర్సు చదువుటకోరు స్త్రీ అభ్యర్థినులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వివరములు కావలసినవారు రు. 1/- మణియార్డరు లేక పోస్టల్ ఆర్డరు పంపుతూ మెడికల్ సూపరింటెండెంటు, ఆంధ్రమహిళాసభ నర్సింగ్ హోమ్, మద్రాసు-28 వారికి వ్రాసి పొందవచ్చును. నిర్ణయించిన ఫారంలో దరఖాస్తులు చాకలు చేయవలసిన ఆఖరు తేది 30-6-1958.

విజయవాడ, రాజమండ్రి, కొత్తూరు, మద్రాసు, తెంగుళూరు, మైసూరు, హైదరాబాదు పిలుపు ననుసరించి రాక! మద్రాసు అడ్రసు మార్పు గుర్తించండి.

అంతు దిక్కని మీ వ్యాధులకు కవిరాజ పండిత దుర్గాదత్త శర్మ వైద్యవాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టిన వారిని సంప్రదింపుడు.

విజయవాడ: ప్రతినెల 12వ తేదీ(ఉ॥ 7-30 నుండి సా॥ 6 వరకు) పెర్కిం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్ ఫోన్: 286

రాజమండ్రి: ప్రతినెల 18(ఉ॥ 7-30 నుండి సా॥ 4 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-A

నెల్లూరు: ప్రతినెల 14వ తేదీ(ఉ॥ 7-30—12-30 వరకు) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100

మదరాసు: ప్రతినెల 14వ తేదీ(సా॥ 4—7-30,) 15 (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30)మరల 26వ తేదీ (ఉ॥10-30—12-30; సా॥ 4—7-30) ఉడ్లాండ్స్ హోటల్, ఎడ్వర్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.

బెంగుళూరు: 16 వ తేదీ (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30) మరల 25(సా॥ 4—7-30) మద్రాసు ఉడిలాండ్ హోటల్ నెం. 5 నందంగిటాంక్ రోడ్. ఫోన్: 2161.

మైసూరు: 17 (ఉ॥ 7-30—సా॥ 5) ప్రతినెల ఇంద్రభవన్ హోటల్ దసరా తిరి రోడ్. ఫోన్. 590.

హైదరాబాదు: ప్రతినెల 27 వ తేదీ (ఉ॥ 9-30—12-30; సా॥ 4—7-30) తాజ్ మహల్ హోటల్. కింగ్ కోఠీరోడ్, ఫోన్: 55591.

పై వేళల సమయంలో విధివైన వైద్యవలహా పొందుటకు వేళ తప్పకుండుటకు వీలు విమానంలో విచ్చేయుడు

"నవరత్న కల్ప వాడండి"

పత్రికలు మాటిక్కాలు మత్తులు వగైరాలు, పనస్పతి-గోధుమపిండి కలిపిన ఆహారం తీసుకుంటే మీ వ్యాధి నివారణగలదని కరపత్రాలు.

అన్ని విధములైన పరీక్షలూ మరియు ఆపరేషనులు జరిపబడును.

ఆధునికమైన వసతి సౌకర్యములు :

NAVARATNA KALPA PHARMACY
Tellapur City, India

రాష్ట్రవార్తలు

కాకరపర్రు

హిందీ ప్రచారమండలి వార్షికోత్సవం శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు అధ్యక్షతన జరిగినది. శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి జండాప్రతిష్ఠ చేశారు. శ్రీయుతులు సర్ల జగార్జునశాస్త్రి, వి.సోమశేఖర శర్మ మొదలగు ప్రముఖులు హిందీ ప్రాధాన్యం గురించి ప్రసంగించారు. అధ్యక్షులు పరీక్షలలో గెలుపొందినవారికి ధృవపత్రము లిచ్చారు.

వెదురుపాక

గ్రామంలో బాలవికాస శిక్షణశిబిరం గతనెల 27 నుంచి నిర్వహించారు. శ్రీ ఎన్. వి. సత్యనారాయణమూర్తి శిక్షణ తరగతులు ప్రారంభించారు. శ్రీ వల్లూరి పనసరామయ్య రైతు సమస్యల గురించి ప్రసంగించారు.

అత్రేయపురం

ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి సంఘ పంచమ వార్షికోత్సవం ఈ నెల 3 న జరిగినది. శ్రీ పరవస్తు పట్టాభిరామరాఘవాచార్యులు ప్రశస్తోత్సవం చేశారు. సభకు శ్రీ మోదర్ల జానకి రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పి. సత్యనారాయణ తైలవర్ణ చిత్రపటాన్ని శ్రీ యం. వి. యస్. సూర్యనారాయణ ఆవిష్కరించారు. అధ్యక్షులు సాహిత్య సమస్యలపై ఉపన్యసించారు.

తణుకు

శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు శ్రీరామనామ క్షేత్రంలోను, ఉన్నతపాఠశాల మైదానంలోను, భారతి భాగవతాది పురాణాలను గురించి, సూర్యనమస్కారాల ప్రాముఖ్యంగురించి ఉపన్యాసాలిస్తున్నారు.

రాయవరం

కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం ఈ నెల 8 వ శ్రీ సి. గోపి నాథరావు అధ్యక్షతన జరిగినది. శ్రీ ఆర్. పి. శర్మ "ఆధునికవిద్య" శ్రీ ఆర్. వి. గోపాలం ఉపాధ్యాయ సమస్యలగురించి ఉపన్యసించారు. శ్రీ సి. వి. సూర్యనారాయణ బహుమతులు పంచారు.

* * *

తాలూకా గ్రాంటు పాఠశాలల నిర్వాహకుల సమావేశం శ్రీ సి. గోపి నాథరావు అధ్యక్షతన జరిగింది. జిల్లాలో గ్రాంటు పాఠశాలలకు ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరంనుంచి స్వాధీనం చేసుకుని మేనేజరుకు ఉద్యోగపు హామీ లివ్వాలని కోరారు. ఒక వినతి పత్రాన్ని తయారుచేసి అధ్యక్షులకు సమర్పించారు.

తెనాలి

ఆంధ్రప్రదేశ్ విద్యా విపణిక ప్రచారణ సంస్థల సిబ్బందిసంఘం సమావేశమై సంఘాధ్యక్షులు శ్రీ వి. వి. యల్. నారాయణమూర్తి ఏలూరులో కాగా ప్రచారంలో చనిపోయినందుకు గాఢ విచారం వెలిబుచ్చారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

విజయవాడ

హోమియో వైద్యసంఘ సమావేశం 4 వ తేదీన, పి. సుంగన్నగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ యస్. హెచ్. సీతాపతిరావు "ఆరిజినల్"లోని కొన్ని ముఖ్య ఘట్టములను విపులీకరించారు. కార్యదర్శి సూర్యప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

చిన్నాపురం

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ వై. వి. రఘురావు ఈ నెల 2 వ ప్రారంభం చేశారు. 50 మందికి శిక్షణ ఇచ్చారు. 4 వ తేదీతో ముగిసింది. జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ కె. కె. నరసింహం, శ్రీ కె. వి. భాస్కరరావు, అభివృద్ధి పథకాలు, ప్రజాసహకారం, గురించి మాట్లాడారు. వ్యవసాయ, పశుపోషణ, ప్రదర్శనలు నిర్వహించారు.

పెదకారంపల్లె

గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ పొముదుర్తి చెంగ్రలాజు ఎన్నికయినారు.

బుడుగుంటపాలెం

గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ దొమ్మరాజు చెంగ్రలాజు ఎన్నికయినారు.

పత్తికొండ

నవలారచయిత 'మిత్రశ్రీ' రచించిన 'మేజర్ జనరల్' కృతి సమర్పణోత్సవం 'జ్యోతి కిలియం'లో రాఘవ కళాసమితి అధ్యక్షుడు శ్రీ పి. అయ్యపరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు మంత్రి పఠనంతో సభ ప్రారంభమయింది. శ్రీ మిత్రశ్రీ తమ కృతిని కృతిభర్త అయిన శ్రీ కేశవలక్ష్మణరావు గారికి సమర్పించారు. కృతిభర్త రచయితకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. అధ్యక్షత వహించిన శ్రీ పి. అయ్యపరెడ్డి రచయిత గుణగణాలను ప్రశంసించారు. కృతిభర్త రచయితకు, సభికులకు కృతజ్ఞత తెలిపారు. సారస్వతి, పాంచాలి, కళారంగాలలో మిత్రశ్రీ చేసిన కృషిని పలువురు ప్రశంసించారు.

మద్రాసు, మే 10: శ్రీ ఓ. వి. అళగేశన్ అధ్యక్షతన భారతప్రభుత్వం ఏర్పాటుచేసిన నాకా మండలి కార్యాలయం మదరాసు, తెంగుళూరు మధ్యలో తరలిస్తారు. శ్రీ అళగేశన్ త్వరలో మద్రాసు నుండి మదరాసుకు మకాం మారుతారు.

నాంగల్ ఎరువుల సంస్థ విద్యుత్ కేంద్ర వ్యవహారం

బ్రిటిష్ కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడంపై రాజ్యసభలో కుంజ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మే 9: నాంగల్ ఎరువుల కంపెనీ తాలూకు విద్యుత్కేంద్రాన్ని, రెక్టిఫైయరు ను నిర్మించడానికి టెండర్లను ఆహ్వానించి, వాటిని ఆమోదించడం విషయంలో ప్రభుత్వం ఆడిన నాటకాన్ని పండిత కుంజ్రూ నేడు రాజ్యసభలో బట్టబయలు చేశారు.

టెండరు నిర్మించడానికి వచ్చిన టెండర్లలో ఒక ఇటాలియన్ సంస్థ టెండరు ఎంతో తక్కువన్నూ, దానిని ఆమోదించక, ఒక బ్రిటిష్ సంస్థ టెండరు ఆమోదించడంలో అర్థకళాఖండాన్ని చేసిన తీరు ఎంతో వున్నదని, అర్థకళాఖండ బ్రిటిష్ సంస్థపట్ల పక్షపాతం చూపించిందని డా॥ కుంజ్రూ అన్నారు.

ఉప ఆర్థికమంత్రి శ్రీ సతీశ్ చంద్ర, డా॥ కుంజ్రూ ఆరోపణలను తిరస్కరించారు. ఇంగ్లీషు సంస్థకు ఇచ్చిన కాంట్రాక్టు మొత్తం రు 178000 లు, ఇటలీ సంస్థ చెప్పిన కాంట్రాక్టు మొత్తంకన్నా, అధికమే అయినా ఆ ఇంగ్లీషు సంస్థకు. ఈ కాంట్రాక్టును ఇచ్చినందువల్ల 40 లక్షల రూపాయల మేరకు విదేశీ ద్రవ్యం కలిసి వచ్చిందని, ఈ రాహితీని చూచుకొని, ఆ కాంట్రాక్టును వారికి ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

డాక్టరు కుంజ్రూ ఈ కాంట్రాక్టుల విషయం మాట్లాడుతూ ఇల్లా అన్నారు: ఈ పనికోసం మొత్తం 15 టెండర్లు వచ్చాయి. ఇందులో నాల్గు టెండర్లను మాత్రమే ప్రభుత్వం పరిశీలించింది. ఒకటి ఇటలీసంస్థది; మరొకటి స్విట్జర్లాండు నుంచి వచ్చింది. మూడోది స్వీడిష్ సంస్థది. నాలవది బెల్జియం నుంచి వచ్చింది. సాంకేతిక సంఘం ఈ నాలు టెండర్లను పరిశీలించి, ఇటలీ సంస్థ టెండరు కాకుండని తేల్చింది. నాంగల్ ఎరువుల కంపెనీ డైరెక్టర్లు కూడా కలుసుకొని దీన్నిగూర్చి ఆలోచించారు. కాని అర్థకళాఖండ ప్రతినిధి బ్రిటిష్ కంపెనీ టెండరుగూడా పరిశీలించాలని పట్టుబట్టడంచేత ఆ డైరెక్టరు ఎటువంటి నిర్ణయానికి రాలేకపోయారు. అతి త్వరితగతిన నాంగల్ పోయారు. ఒక ఇటలీ సంస్థ టెండరు కాకుండని తేల్చి, దాన్ని ఆమోదించవలసిందిగా ఆక్టోబరు 9వ తేదీనాడు సిఫార్సుచేసింది. ఆ తర్వాత ప్రభుత్వం ఇటలీ సంస్థ టెండరును, బ్రిటిష్ సంస్థ టెండరును గూడా పరిశీలించి, ఆ రెండు పార్టీలతోను మంతనాలు సాగించి, రెండు పార్టీలను టెండరు కోరాలన్ని పొడిగించవలసిందిగా కోరుతూ, కాలక్షేపం చేసూ వచ్చింది. ఇటలీ సంస్థ టెండరు మొత్తాన్ని తగ్గించవలసిందిగా గూడా ప్రభుత్వం కోరింది. ఆక్టోబరు 15, డిశంబరు 15వ మధ్య ఆ సంస్థ ఎన్నో కొత్త సూచనలు చేసింది. తిరిగి ప్రభుత్వం వారిని టెండరు వ్యవధిని పొడిగించవలసిందని కోరింది. అంతేకాక వారిని మరి కొన్ని మార్పులు చేయవలసిందిగా కోరింది. ఆ సంస్థ "సరే"నంది. మార్పులు చేసింది. ఇంతా చేస్తే, చివరికి వారికి కాంట్రాక్టు దక్కలేదు. ఆ కాంట్రాక్టును ఎప్పుడో బ్రిటిష్ కంపెనీ ఇచ్చేశామని చెప్పేశారు.

బాల సాహిత్యంలో ఉత్తమ రచనలు

రాష్ట్రప్రభుత్వంచే బహుమతుల ప్రకటన

హైదరాబాదు, మే 9: గత సంవత్సరం జరిగిన బాలసాహిత్య రచనల పోటీలో, ఉత్తమ రచనలుగా నిర్ణయమైన గ్రంథాలను స్వీకరించి బహుమతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నేల రు. 200 చొప్పున బహుమానాలు ప్రకటించింది.

"బాలసాహిత్య రచనలను ప్రోత్సహించే పథకం"క్రింద కేంద్రప్రభుత్వం వివిధ ప్రాంతీయ భాషలలోని ఉత్తమ రచయితలకు బహుమానాలు ఇస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంలో రచయితలకు మరి కొంత ప్రోత్సాహం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చే బహుమానాలకు తోడుగా, రు. 200 చొప్పున బహుమతి ఉత్తమ గ్రంథాలకు బహుమతులు ఇవ్వాలని నిర్ణయించింది.

గత సంవత్సరం పోటీలో ఎన్నికైన ఉత్తమ గ్రంథాల పేర్లు, వాటిని రచించినవారి పేర్లు, ఏ ఏ వయస్సులలో ఉన్న పిల్లలకోసం వాటిని రచించారో దిగువ వివరించటం జరిగింది: "బాల వినోదం"— డా॥ జి. వి. సీతాపతి (మద్రాసు), 8 మొదలు 6 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలకోసం; "ముద్దుపాటలు"— శ్రీ వి. సాంబశివరావు (తెనాలి), 8 మొదలు 6 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకోసం; "విజ్ఞానం"— శ్రీ జి. రాధాకృష్ణమూర్తి (గుండిమెడ), 7 మొదలు 14 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకోసం; "బంగారు కలలు"— శ్రీ చింతా దీక్షితులు (పరిపూరం), 7 మొదలు 14 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలకోసం; "రాయలవారి దండు"— శ్రీమతి కొడూరి శేషాతల్పదేవి (రాజమండ్రి), 7 మొదలు 14 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకోసం.

మదరాసు వార్తలు

మదరాసు, మే 10: నిన్న ఉదయం జార్జిటౌన్, వయసప్పు కాయకూరి వీధిలోని ఒక మందుల గుడ్డాణానికి అగ్నిప్రమాదం సంభవించింది. ఆరు అగ్నిమాపక యంత్రాలు, నాలుగు ధూమమాపక యంత్రాలు మంటను ఆర్పుటకు రెండు గంటలు పనిచేయవలసి వచ్చింది. ప్రమాద కారణం తెలియలేదు.

* * *

జయరామన్ అనే వానిని పేరంబస్సు చెందుకు పబ్లిక్ ఇన్స్పెక్టరు రాజాంగం, యం. సుబ్రహ్మణ్యం, శేషన్, ఆర్. నటరాజన్, పి. జగన్నాథం అనే పలువురు పోలీసులపై హింసా పేరం మోపుతూ పోలీసు కమిషనర్ ప్రధాన న్యాయాధిపతి సుబ్బిసెట్టిని ఎదుట ఫిర్యాదు దాఖలుచేశారు.

పరశాలల వార్షికోత్సవాలు

ఉలవపాడు

బోర్నున్నతి పాఠశాలా వార్షికోత్సవం జరిగినది. శ్రీ యం. వి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కావలి కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ యం. మాధవరావు విద్యా సంస్కరణాలపై కవితమగూర్చి ఉపన్యసించారు. వక్తృత్వ పోటీలలోను వ్యాయామ డ్రిల్లులోను నెగ్గిన విద్యార్థులకు శ్రీనివాసరావుగారు బహుమతులు పంచారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, కలిసి విచిత్ర వేషధారణ నాటక ప్రదర్శనములు, నిపుణతతో ప్రదర్శించారు. పాఠశాలాభివృద్ధిగూర్చి పౌరులు ఎక్కువ శ్రద్ధ వహించవలసి నదిగా ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేసూ వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళం

పురపాలకోన్నతి పాఠశాల వార్షికోత్సవం రేపిన ప్రాంతీయ విద్యాశాఖా డైరక్టరు శ్రీ యస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ బర్రులవరిసింహం నివేదిక చదివారు. 1600 మందికల యీ ఉన్నత పాఠశాలకు యింకొక మాధ్యమిక పాఠశాలను నిర్మించి హయ్యర్ సెకండరీ పాఠశాలగా చేయమని పురపాలకులను ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థి నాయకుడు గోవింద రాజులు కూడా నివేదిక చదివారు.

అధ్యక్షులు విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఆరోగ్యాన్ని ఉన్నత విద్యను, అభివృద్ధిచేసి, భావి భారత పౌరులను నే దృఢవంతం అలవరచుకుని కృషి చేయాలన్నారు.

బహుమతి ప్రదానమహోత్సవం చేసూ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పసగాడ సూర్యనారాయణ, మాధ్యమిక పాఠశాలా నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కోరినవెంటనే రిజిస్టరు చేయించి యిస్తామని ప్రజల ఉపాధ్యాయులు, పత్రికలు యీ కార్యక్రమానికి సహాయపడవలెనని కోరారు.

భరతనాట్యం, బుర్రకథ, ఉపాధ్యాయులచే కళ్యాణోల్కం నాటక ప్రదర్శన జరిగినవి. విద్యార్థులు కొన్ని ఏకాంకికలు ప్రదర్శించారు.

ఉపన్యాసంధిరం యూజరూ న్యాయ శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ వాల్మీకి రామాయణం పురాణపఠన ప్రారంభోత్సవ సభకు శ్రీ పసగాడ సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ మేడూరి అప్పన్నశాస్త్రి పురాణపఠనం చేశారు. 40 రోజులు యీ పఠనం ఏర్పాటు చేశారు.

కడప పురపాలక సంఘం

విజ్ఞప్తి

కడప, మే 7: పట్టణ అభివృద్ధికోసం ప్రారంభించిన పనులకు ఆంతరాయం కలుగకుండా ఉండే నిమిత్తం, కమీషనర్ శ్రీ టి. ఎ. గురుమూర్తిని కనీసం మరొక సంవత్సరంపాటు ఇంకా పట్టణానికి బదిలీ చెయ్యకుండా ఇక్కడే ఉంచాలని పురపాలక సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

శ్రీ గురుమూర్తి ఈ పట్టణానికి కమీషనర్ గా వచ్చి ఇంకా సంవత్సరమైనా పూర్తికాకపోయినా ఈస్వల్పకాలంలో పట్టణ అభివృద్ధికి అయిన అమూల్యమైన సేవ చేశారని పురపాలక సంఘ సభ్యులంతా ప్రశంసించారు. (స్వ. వి.)

శ్రీ సి. పి. సారథి ప్రకటన

కృష్ణగిరి, మే 8: బరిబన్నా రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేర్చేందుకుగాను కృషిచేస్తున్న శాసన సభ్యులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఇకమీదట కార్యక్రమాన్ని నిర్ణయించుటకు నే నిమిత్తం 12,13 తేదీలలో విజయవాడలో తమను కలుసుకో వలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ సమైక్య సంఘం సమావేశకర్త శ్రీ పి. వి. పాలగి విజ్ఞప్తిచేశారు.

శ్రీ పాలగి విజయవాడలో ఘన్నపల్లిలోని 199 నెంబరుగల ఇంటిలో మకాం చేస్తారు.

ఆకాశవాణి

మంగళవారం, మే 13

హైదరాబాదు

(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్, 7 తె. వా. 7-15 ఎం. పిప్పళ్ళ మీరాదాసు: వాద్యస్వరం (విజయవాడనుంచి రిలే), 7-45 కీ. వా., 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 గీత్, భజన్.

మ॥ 12-30 మిశ్రమధుర, 12-50 మ. వా. 1 మహిళాసమాజం, 1-30 లయవిన్యాసం, 1-50 తె. వా. 2 వాద్య సంగీత్, 2-10 ఉ. వా. 2-20 సుగమ్ సంగీత్, 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వా॥ 6-15 గ్రామసీమ, 7 తె. వా. 7-15 గ్రామసీమ, 7-30 ఉర్దూ ప్రసంగం, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, (ఉర్దూ) 7-50 భక్తిసంగీతం, 8. వై. సత్యనారాయణ: సితార్, 8-30 ఎం. ఎస్. మహాదేవన్, 9 ఆం. వా॥ 9-15 ఉ. వా. 9-30 రూపకం (ఉర్దూ), 10 వై. సత్యనారాయణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తిరంగిరి, 6-40 భక్తిరంజని, 7 తె. వా. 7-15 ఎం. పిప్పళ్ళ మీరాదాసు: వాదస్వరం, 7-45 సంగీతశిక్షణ, 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 మహిళా సమాజం, 1-30 ఎం. ఎల్. జయంతికుమారి, 1-40 హిం. వా. 1 50 తె. వా. 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మొహరం: విశేష కార్యక్రమం. 8, ఎన్. అణ్ణామలై నాయకర్, 8-30 సుగమ సంగీతం, 9 ఆం. వా. 9-15 సాహిత్యపఠనం: ఊహాచిత్రం, 9-30 ఆకాశవాణి వాద్యబృందం, 10 ఎం. పిప్పళ్ళ మీరాదాసు: వాదస్వరం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుదిప్పాడల్ గళ్ 7-10 వాతావరణ సూచన (తమిళం) 7-15 తె. వా. 7-30 వి. ఎన్. శ్యామారావు.

మ॥ 1 రామనాథపురం కృష్ణన్ 1-30 గీతి మంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 పి. ఎస్. బాలసుబ్రహ్మణ్య అయ్యర్: వయోలిన్ 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 వి. ఎన్. శ్యామారావు 6-45 వి. ఎస్. సుందరి 7-15 తె. వా. 7-30 గానవలి హరి 7-45 బి వలె 9 సుగమ్ సంగీత్ 9-15 హిందీపాఠం 9-30 ఆకాశవాణి వాద్యబృందం (విజయవాడనుంచి రిలే) 10 గానవలహరి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె, 7 తెలుగు వా. 7-15 బాల్యసంగీతం 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211.8, 31-28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసార సమాప్తి 1 ఎ వలె 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తెలుగు వా.

(211.8, 49.80 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 తమిళ ప్రసంగం (తిరుచ్చినుంచి రిలే) 7-45 ఎం. కె. త్యాగరాజ భాగవతర్ 9 ఆం. వా. 9-15 తమిళ వాటిక 9-30 మెల్లిసై: వి. శ్రీనివాసన్ వాద్యసంగీతంతో సహా (తిరుచ్చినుంచి రిలే) 10 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

వివాహం సందర్భంలో విందు

హైదరాబాదు, మే 9: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది శ్రీ వేతి సుబ్రహ్మణ్యం తన కుమార్తె చి॥ సౌ॥ ఇందిరను ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టరు దివాకర్ల వెంకటావధానిగారి కుమారుడు చిరంజీవి సీతారామశర్మకు ఇచ్చి వివాహం చేసిన సందర్భంలో ఏడవతేది సాయంకాలం విందు చేశారు. విందుకు శాసనసభాధిపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, మంత్రులు, శ్రీయుతులు వల్లూరిపల్లి రాజగోపాలరావు, బ్రహ్మానందరెడ్డిగారలూ, పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ మునికన్నయ్య నాయుడు, శ్రీయుతులు గోపాలరావు ఎక్బోటే, కిందూ, ఎమ్. ఎస్. రాజలింగంగారలూ, అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి వరదరాజు మొదలైన పెద్దలు వచ్చారు.

ఆశీర్వాద కవితమ్మీళనమునకు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు గరికపాటి లక్ష్మీకాంతయ్య, చివుకుల అప్పయ్యశాస్త్రి, సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి, కళావంతుల వరదింహశాస్త్రి, కవులపల్లి కృష్ణశాస్త్రి, కె. మూర్తి, వెంకటేశ్వరరావు, వేదాల శివరామశాస్త్రులు, కలువకొలను సదానంద శాస్త్రి, మాకినీడు సూర్యనారాయణ, పాలకుర్తి సోమనాథ, పాలకుర్తి కృష్ణమూర్తి ఉత్సవ పత్రికా నాయకుడు, ధూళిపాళ రామమూర్తి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మేడిపల్లి లక్ష్మీకాంతకవి, పి. దుర్గయ్య ప్రభృతులు వధూవరులను ఆశీర్వదించారు. కొలకి గవర్నరు డాక్టరు బూరుల రామకృష్ణరావు, మధ్య ప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య, రామ్ మంత్రులు కూడా వధూవరులను ఆశీర్వదించారు. ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, లోక్ సభ సభాపతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులు వధూవరులను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపించారు. వివాహం అయిదురోజులలోనూ శ్రీయుతులు ఖండవల్లి భానుమూర్తి, ములుకుట్ల సదాశివశాస్త్రిగారల హరికథలూ, శ్రీయుతులు పింజమూరి వరదరాజ అయ్యంగార్, చిటా సుబ్రహ్మణ్యశాస్త్రిగారల పాటకచేరీలూ, చిక్కడపల్లి నాటకసమాజం ఆస్థానాన శ్రీ కృష్ణరాయబారం నాటకమూ జరిగినవి. పండితులకూ, కవులకూ, సంగీత విద్వాంసులకూ సన్మానం జరిగింది.

హైదరాబాదు ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం

హైదరాబాదు, మే 10: అఖిల హైదరాబాదు ఆరోగ్య, వైద్యశాఖల ఉద్యోగుల సంఘానికి ఈ కింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు:- శ్రీ జి. సంజీవరెడ్డి; ఉపాధ్యక్షులు: శాసనసభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి; శ్రీయుతులు ఎ. ఆర్. వీరాస్వామి, ఎమ్. ఎ. రషీద్, ఎమ్. హెచ్. ఖాజీగారలు. కోశాధికారి: శ్రీ హెచ్. నియాజీ. ప్రధాన కార్యదర్శి: మహమ్మద్ ఫకరుద్దీన్. 11 మంది కార్యవర్గ సభ్యులు